## ప్రజల్లోకి సంక్షేమ పథకాలను తీసుకువెళ్లాలి

### వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు.

ఇబ్రహీంపట్నం ఏప్రిల్14 (ప్రజా కలం ప్రతినిధి)

ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు అన్నారు.




ఇబ్రహీంపట్నం మండలంలోని కోమటి కొండాపూర్ గ్రామంలో జై బాపు జై భీమ్ జై సం విధాన్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. రాజ్యాంగాన్ని రచించిన మేధావుల చిత్రపటాలను చేతిలో పట్టుకొని ప్రదర్శించారు. వారు చేసిన సేవలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్, ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూస రాజేశ్వర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దూదిగం గంగాధర్, ఎంపిటిసిల మాజీ పోరం అధ్యక్షులు పోనకంటి వెంకట్, తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు పండ్లు పంపిణీ

ఇబ్రహీంపట్నం ఏప్రిల్11 (ప్రజా కలం ప్రతినిధి)

మండలంలోని డబ్బా గ్రామంలో ముదిరాజ్ మత్స్య కార్మిక శాఖ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను



ఘనంగా నిర్వహించారు. జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నినాదాలు చేశారు. అనంతరం ముదిరాజ్ మత్స్య కార్మిక చైర్మన్ సల్వాల రాజేశ్వర్ మహాత్మ జ్యోతిరావు పూలే గురించి వివరించారు. అనంతరం విద్యార్థులకు ఆయన జయంతిని గుర్తు చేస్తూ పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ జాన శంకర్, ముదిరాజ్ సంఘం పెద్దమనుషులు పందెన నర్సయ్య, గరిగే అశోక్, ప్రధానోపాధ్యాయులు రమేష్, ఉపాధ్యాయులు, ముదిరాజ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బాలాపూర్ మండల కార్యదర్శి ముకుందం చంద్రశేఖర్ రెడ్డి

**బాలాపూర్, ఏప్రిల్ 11,(ప్రజా కలం)**

మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి మాట్లాడుతూ జ్యోతిరావు పూలే సమాజ స్థాపన కోసం సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషిచేసిన మహానుభావుడు అని కొనియాడారు మహాత్మ జ్యోతిరావు పూలే గారు 18 27 ఏప్రిల్ 11వ తేదీన తండ్రి గోవిందు తల్లి జెమినీ భాయ్ దంపతులకు రెండవ సంతానముగా పూణేలో జన్మించినాడు మహాత్మ జ్యోతిరావు పూలే తల్లిదండ్రులు తోటమాలి వృత్తితోపాటు పండ్లు కూరగాయలు అమ్ముకునే దుకాణం పూణేలో నడిపేవారు.



జ్యోతిరావు పూలే గారు 13వ ఏటా తొమ్మిది సంవత్సరాల వయసున్న సావిత్రి బాయి తో వివాహము జరిగినది . ఆ రోజుల్లో మనుధర్మ శాస్త్రం ఆగడాలతో బ్రాహ్మణుల యొక్క అరాచకాలు దేశవ్యాప్తంగా కుల రాక్షస రాజ్యము ఏలుతున్న రోజులు అవి మహాత్మ జ్యోతిరావు పూలే గారు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్త్రీలకు చదువు అవసరం అని ఆనాడే గ్రహించిన గొప్ప నాయకుడు. కుల పిచ్చితో కొట్టుమి ట్టాడు తున్న మన దేశాన్ని కుల పిచ్చి నుంచి దూరం చేయడానికి తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప ధైర్యశాలి అన్ని వర్గాలకు విద్య ఉద్యోగాలు సమాజంలో గౌరవం కొరకు తన వంతు కృషిచేసి ఎంతో పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్న గొప్ప సంఘసంస్కర్త. నేటి యువతరం అన్ని వర్గాల వారు జ్యోతిరావు పూలే గారి ఆశయాల కోసం పనిచేయాలని కోరుతున్నాను బాలాపూర్ మండల కార్యదర్శి ముకుందం గారి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే గారి ఆశయాల కోసం స్త్రీలకు విద్య అవసరమని గ్రహించిన గొప్ప నాయకుడు. కులవ్యక్షత లేని భారతదేశము చూడాలని అతని కలలు యువత నెరవేర్చాలని కోరుకుంటూ ఒక పేద కుటుంబం నుంచి వచ్చి సమాజంలో అంచలంచలుగా ఎదిగిన మహాత్మా జ్యోతిరావు పూలే గారు మనందరికీ ఆదర్శం. ఆ రోజుల్లో విద్యకు ఎంతో ప్రాధాన్యత ఉందని తెలుసుకున్న మహాత్మ జ్యోతిరావు పూలే గారు విద్య కోసం అతని జీవితాన్ని అంకితం చేసిన మహాత్ముడు అతని ఆశయ సాధనలో మనము పాలు పంచుకోవాలని కుల మత పిచ్చి ఉన్న ఈ భారత దేశంలో కుల రహిత దేశం కావాలని కోరుకున్న వారి ఆశయాలకు మనం అనుగుణంగా పనిచేయాలని కోరుకుంటున్నాను.

మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిలో పాల్గొని ఆయన ఆశయాలు సాధిస్తామని బాలాపూర్ మండల జాతీయ భారత మహిళా సమైక్య రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి బండ యాదమ్మ కురుమ గారు బాలాపూర్ మండల్ రంగారెడ్డి జిల్లా బిసి ఉపాధ్యక్షుడు దేరంగుల శంకరయ్య గారు రంగారెడ్డి జిల్లా గిరిజన సమైక్య ట్రెజరీ రామావత్ శత్రు నాయక్ గారు బాలాపూర్ మండల గిరిజన సమైక్య ప్రెసిడెంట్ జె రెడ్యానాయక్. జె సోమ్లా నాయక్ మహమ్మద్ హుస్సేన్ శ్రీనివాస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# సాంఘిక బహిష్కరణలు విధించే వీడీసీలపై కఠిన చర్యలు

నిజామాబాద్,
(ప్రజా కలం ప్రతినిధి) ఏప్రిల్ 11:

మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో న్యూ అంబేద్కర్ భవన్ లో ఏర్పాటు చేసిన ఉత్సవాలకు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ముఖ్య అతిథిగా విచ్చేయగా, రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ ఈరవత్రి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, సామాజిక రుగ్మతలను, దురాచారాలను పారద్రోలేందుకు అవిశ్రాంతంగా కృషి చేసిన మహనీయుడు జ్యోతిబా పూలే అని కొనియాడారు. అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలో అణగారిన వర్గాలకు తగిన గౌరవం దక్కాలంటే విద్యతోనే సాధ్యం అని గుర్తించిన పూలే, విద్యను నేర్చుకోవాల్సిన ఆవశ్యకత గురించి నొక్కి చెప్పారన్నారు. ప్రత్యేకించి బాలికల విద్య కోసం పాఠశాలలు నెలకొల్పి ప్రత్యేక కృషి కొనసాగించారని గుర్తు చేశారు. అన్ని వర్గాలకు సమానత్వం ఉండాలన్నదే పూలే అభిమతం అని, ఆ దిశగా తుది వరకు తన కృషిని కొనసాగించారని కొనియాడారు. ఆయన చూపిన బాటలో పయనిస్తూ, పూలే ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా విద్యార్థులు మహనీయుల జీవిత చరిత్ర గురించి, వారు సమాజ అసమానతలకు వ్యతిరేకంగా జరిపిన పోరాటాల గురించి తెలుసుకోవాలని



సూచించారు. మహనీయులను స్మరించుకుంటూ వారి ద్వారా ప్రజలు స్ఫూర్తి పొందాలనే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం అధికారకంగా జయంతి ఉత్సవాలు నిర్వహిస్తోందని అన్నారు. పరస్పర సమన్వయంతో మహనీయుల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకుంటూ జిల్లాను ఆదర్శంగా నిలుపుదామని ఆయా సంఘాల ప్రతినిధులకు సూచించారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయా వర్గాల ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం తరపున ఎల్లవేళలా చొరవ చూపుతామని, ఎలాంటి సమస్య ఉన్న తనను సంప్రదించవచ్చని కలెక్టర్ సూచించారు.

సాంఘిక బహిష్కరణలు విధిస్తే కఠిన చర్యలు

కాగా, జిల్లాలోని పలు ప్రాంతాల్లో గ్రామాభివృద్ధి కమిటీల పేరిట సాంఘిక బహిష్కరణలు విధిస్తున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయని, అలాంటి వీ.డీ.సీలపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పూలే జయంతి వేదిక ద్వారా స్పష్టం చేశారు. గ్రామాల అభివృద్ధికి వీ.డీ.సీలు కృషి కొనసాగిస్తే ఎవరికీ ఎలాంటి అభ్యంతరం ఉండదని, అందుకు భిన్నంగా వీడీసీ ముసుగులో చట్టాన్ని ఉల్లంఘించే చర్యలకు పూనుకుంటే ఎంతమాత్రం ఉపేక్షించబోమని తేల్చి చెప్పారు.

సాంఘిక బహిష్కరణ ఫిర్యాదులపై పోలీస్ కమిషనర్ తో ఒకటి రెండు రోజుల్లోనే చర్చించి చట్ట ప్రకారం చర్యలు చేపట్టేలా చూస్తామని అన్నారు. సాంఘిక బహిష్కరణలు వంటి రుగ్మతలకు వ్యతిరేకంగా వివిధ సంఘాలు కూడా కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. సమాజంలో ఇంకనూ అక్కడక్కడ నెలకొని ఉన్న వివక్షతను రూపుమాపేందుకు పూలే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఇదిలాఉండగా, ఆర్థికంగా వెనుకబడి ఉన్న వారికి అందించే ఈ.డబ్ల్యూ.సీ పత్రాలను సమగ్ర విచారణ జరిపి అర్హత కలిగిన వారికి మాత్రమే మంజూరు చేసేలా ఆర్డీఓలు, తహసీల్దార్ లకు ఆదేశాలు జారీ చేస్తామని అన్నారు. బీ.సీ స్టడీ సర్కిల్ భవన నిర్మాణం విషయంలో నెలకొని ఉన్న న్యాయపరమైన అడ్డంకులు తొలిగేలా ప్రత్యేక చొరవ చూపుతామని హామీ ఇచ్చారు.

రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ ఈరవత్రి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ లు మాట్లాడుతూ, పూలే కృషిని కొనియాడారు. దాదాపు 200 సంవత్సరాల క్రితం అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలో నెలకొని ఉన్న రుగ్మతలను పారద్రోలేందుకు జ్యోతిబాపూలే చేసిన కృషి అనన్య సామాన్యమైనదని అన్నారు. అనేక అవరోధాలు, అవమానాలు ఎదురైనప్పటికీ ఏమాత్రం వెరువకుండా పూలే నాటి సాంఘిక దురాచారాలను తుదముట్టించేందుకు ఎంతగానో శ్రమించారని గుర్తు చేశారు. ముఖ్యంగా అణగారిన వర్గాలు, శూద్రులు సమానత్వం సాధించాలంటే విద్య ఎంతో అవసరమని గుర్తించి వారికి విద్య అందేలా తీవ్రంగా కృషి చేశారని, మహిళల విద్య కోసం ప్రత్యేకంగా మొట్టమొదటి పాఠశాలను స్థాపింపజేశారని అన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే ఆలోచనలకు ప్రభావితమైన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పూలేను తన గురువుగా ప్రకటించారని తెలిపారు.

పూలే ఆశయాలు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల వారి సంక్షేమం కోసం పాటుపడుతోందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని, 57 వేల ఉద్యోగ నియామకాలు జరిపిందని, హాస్టల్ విద్యార్థులకు గణనీయంగా డైట్, కాస్మొటిక్ ఛార్జీలు పెంచిందని, యువత స్వయం ఉపాధి కోసం పెద్ద ఎత్తున రాయితీతో కూడిన రుణాలు అందించి వారు ఎంపిక చేసుకునే యూనిట్లను స్థాపించేందుకు ఆర్థిక సహాయం అందించేలా రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేస్తోందని వివరించారు. పూలే వంటి మహనీయులు చూపిన బాటలో పయనిస్తూ వారి ఆశయాల సాధన కోసం కృషి చేసినప్పుడే మన జీవితానికి కూడా సార్థకత చేకూరుతుందన్నారు.

కాగా, ఈ కార్యక్రమానికి ముందు వినాయక్ నగర్ హనుమాన్ జంక్షన్ వద్ద గల మహాత్మా పూలే విగ్రహానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, బీసీ సంఘాల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారిణి స్రవంతి, సహాయ అధికారి నర్సయ్య, వివిధ సంఘాల ప్రతినిధులు గైని గంగారాం, బుస్స ఆంజనేయులు, నరాల సుధాకర్, మాడవేడి వినోద్ కుమార్,రవీందర్, బంగారు సాయిలు, రాజేశ్వర్, బుస్సాపూర్ శంకర్, పెద్ది రాములు, షేక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

### ఇండియా ఉపఖండానికి

## "పూలే పవర్ ఫుల్ మెన్"



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఏప్రిల్ 11:

ఆధునిక భారతంలో జ్యోతిరావు పూలే పవర్ ఫుల్ మహామానవుడు. దేశం పట్ల ఆయన చేసిన అద్భుతమైన కార్యాల వల్ల ఆయనకు "మహాత్మా" అనే బిరుదు ముంబై ఓ/బీసీ ప్రజలు బహుకరించారు. తండ్రి రైతు. జ్యోతిరావు కూడా వ్యవసాయం చేశారు. ఆయన రైతుల దోపిడి నిర్మూలన పట్ల పుస్తకం రాశారు. పలు కవితలు నాటికలు వ్యాసాలు గ్రంథాలు రాసిన గొప్ప సాహిత్యవేత్త. పువ్వుల తోట, కూరగాయల పంట, పండ్లు పండించి పూణే నుంచి ముంబై సిటీకి విక్రయం చేసేవారు పూలే దంపతులు. అనంతరం 7ఏండ్ల పాటుగా పూణే సిటీకి కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించి 2సిటీలలో అనేక భవనాలు, రోడ్లు, వంతెనలు నిర్మించిన గొప్ప కాంట్రాక్టర్ గా, పూణే సిటీ నిర్మాతగా బ్రిటిష్ వారి నుంచి పూలే గారు మన్ననలు పొందిన ఘనత ఉంది. సావిత్రిమాయి ఫాతిమాషేక్ లతో కల్సి 4జిల్లాలో 18 పాఠశాలలు స్థాపించి "ఎడ్యుకేషన్ ఫ్రం బిలో" అనే విద్యావిధానం ఉండాలంటూ "హంటర్ కమిషన్" కు నివేదికిచ్చిన గొప్ప విద్యావేత్త. పూలే తన సత్యశోధక్ సంస్థ ద్వారా మనువాదానికి విరుద్ధంగా మైనార్టీ ఓ/బీసీ ఎస్సీ ఎస్టీలకు చెందిన 316 కులాల ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తి నింపిన సమాసమాజ ఉద్యమనేత. వీరిని అంబేడ్కర్ తన గురువుగా స్వీకరించడంలో మహామేధాసుకు ప్రతీకగా మనం చూడాలంటూ ఆలిండియా అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు అంగులి మాలజీ ఎలుగెత్తి చాటారు. శుక్రవారం దళిత సంక్షేమ సంఘంచే జిల్లా నిజామాబాద్ మోర్తాడ్ మండల కేంద్రంలో పూలే విగ్రహం వద్ద జయంతిని జరిపారు. ఇందులో డిఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి జాంబవ చమార్, మామిడి రవి, ఎం.గంగాధర్, బండి సాగర్, సదానాథ్, నర్సారెడ్డి ముదిరాజ్ పాల్గొన్నారు. విప్లవయోధ్ధ పూలేకు జోహార్ల నినాదాలతో మండలం మారుమోగింది.

## ప్రమాదం అంచున ప్రయాణం.

### హై లెవెల్ బ్రిడ్జి నిర్మించారు, రైలింగ్ మరిచారు.

నిజామాబాద్,( ప్రజా కలం ప్రతినిధి)ఏప్రిల్ 11:

బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండలంలోని సికింద్రాబాద్ గ్రామం నుండి ముచ్కూర్ వరకు వయా గోనగొప్పుల గ్రామం మీదుగా ప్రధానమంత్రి సడక్ యోజన పథకం కింద ఏడు కిలోమీటర్ల బీటి రోడ్డుకు, రెండు కోట్ల 12 లక్షల రూపాయలు మంజూరైనది. ఈ రోడ్డు19-8-2022 నాడు ప్రారంభమై 18.2.2024 నాడు పూర్తయింది. రోడ్డు లో భాగంగా సికింద్రాబాద్ వాగుపై నిర్మించిన హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం కూడా పూర్తయి రాకపోకలు కొనసాగుతున్నాయి కానీ ఆ రోడ్డుకు ఇరువైపులా నిర్మాంచాల్సిన రైలింగ్ (సైడ్ వాల్స్) పనులు నిర్మించకపోవడంతో రోడ్డుపై వెళ్లే ప్రయాణికులు భయపడుతూ వెళ్లాల్సి వస్తుంది. ఈ పనులన్నీ కే.రమేష్ రెడ్డికి కాంట్రాక్టు ఇవ్వడం జరిగింది. పనులు పూర్తయినా గాని బ్రిడ్జిపై రైలింగ్ నిర్మాణం మర్చిపోయారు. ఈ బ్రిడ్జి వద్ద సుమారు 90 డిగ్రీల మూలమలుపు కూడా ఉంది. సికింద్రాబాద్ గ్రామస్తులు వ్యవసాయ పనులకు రాత్రి పగలు ఇదే రోడ్డు ద్వారా వెళ్తుంటారు. సంబంధిత పంచాయతీరాజ్ ఏఈలు బ్రిడ్జిపై రైలింగ్ నిర్మించేలా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



# హనుమాన్ జయంతి ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి : సీపీ

**నిజామాబాద్,**
**(ప్రజా కలం ప్రతినిధి) ఏప్రిల్ 11:**

పోలీస్ కమిషనర్ కార్యాలయం లో " నిజామాబాద్ జిల్లా లో పోలీస్ కమిషనర్ తేదీ : 11-04-2025 హనుమాన్ శోభాయాత్రను శాంతియుతంగా నిర్వహణకై 1300 మంది పోలీస్ సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీస్ కమీషనర్ నిజామాబాద్ కమీషనరేటు పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిదిలోని ఈ నెల 12న నిర్వహించే హనుమాన్ జయంతి,శోభాయాత్ర అన్నదాన కార్యక్రమాలు శాంతియుతంగా నిర్వహించాలని పోలీస్ కమీషనర్ సీపీ.సాయి చైతన్య,ఐ.పి.యస్., తెలియజేశారు. నిజామాబాద్ ఖమ్మం,రాజన్న సిరిసిల్ల, భూపాలపల్లి ,ములుగు , మహబూబాబాద్ జిల్లాల నుండి పోలీస్ సిబ్బంది టి ఎస్ ఎస్ పి బెటాలియన్ పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వాహణ కోసం దాదాపు 1300 మందితో ఏర్పాట్లు చేయడం జరుగుతుంది.నిజామాబాద్ డివిజన్ పరిధిలలో హనుమాన్ శోభాయాత్ర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా శోభాయాత్ర ప్రారంభం నుండి చివరి వరకు దారి పోడువున " సి.సి కెమెరాలు, డ్రోన్ కెమెరాలు ఏర్పాట్లు, బైనాక్యూలేర్లతో పర్యవేక్షణ,పాత నేరస్థులపై నిఘా పటిష్ట పర్చడం జరిగింది. అన్ని చోట్ల పటిష్టమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగింది.ఇతరులకు ఇబ్బందులు కలుగకుండా ప్రతీ ఒక్కరు అన్ని రకాల జాగ్రత్తలు వహించాలని,శోభాయాత్ర సందర్భంగా అవసరమైనజాగ్రత్తలు వహించాలని ,శోభాయాత్ర ప్రారంభం నుండి ప్రశాంతంగా సాగేందుకు యాత్ర నిర్వాహకులు, భక్తులు యాత్రలో పాల్గొనే ప్రజలు నిబంధనల ప్రకారం నడుచుకుంటు పోలీసులకు సహకరించాలని,శోభాయాత్రను అందరు శాంతి యుతంగానే జరుపుకోవడం అందరికి శ్రేయస్సుకరమని, ఎలాంటి రూమర్లను నమ్మవద్దని, ప్రతిఒక్కరు స్నేహభావంగా ఉండాలని తెలియజేశారు.తేది.12-04-2025 నాడు ఉదయం 10 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు ఈ దిగవ తెలియజేసిన రోడ్డు మార్గంలో తమరి వాహనాలు వెళ్ళవలెను.ఈ దిగవ చూపబడిన ప్రకారం వాహనాల ట్రాఫిక్ డైవర్షన్ గలదు హైదరాబాద్, ఆదిలాబాద్,వరంగల్ వెల్లు బస్సులు:- ఆర్టీసీ బస్ స్టాండ్, జడ్పీ "టీ " రోడ్,నిర్మల హృదయ స్కూల్ ముందు నుండి అంబెడ్కర్ కాలనీ,దుబ్బ రోడ్,



గిరిరాజ్ కాలనీ నుండి బైపాస్ రోడ్డు చేరుకోవాలి.బోధన్ నుండి వచ్చి పోయే వాహనాలు:-అర్సపల్లి రైల్వే గేట్ నుండి కొత్త కలక్టరేట్,కాంటేశ్వర్ బై పాస్, కాంటేశ్వర్ టెంపుల్ "టీ " జంక్షన్,ఎన్టీఆర్ చౌరాస్తా,ఆర్టీసీ బస్ స్టాండ్ చేరుకోవాలి.బాన్స్ వాడ నుండి వచ్చి పోయే వాహనాలు:-వర్ని చౌరాస్తా నుండి పులాంగ్ సర్కిల్,కోర్ట్ సర్కిల్,ఎన్టీఆర్ చౌరస్తా,రైల్వే స్టేషన్ ఆర్టీసీ బస్సు స్టాండ్ చేరుకోవాలి. నిజామాబాద్ డివిజన్ మొత్తం సిబ్బంది పోలీస్ కమీషనర్, అదనపు పోలీస్ కమీషనర్లు ఎ.సి.పిలు, సి.ఐ లు,ఎస్.ఐ లు.ఎ.ఎస్.ఐ లు,హెడ్ కానిస్టేబుల్స్ , కానిస్టేబుల్స్ మహిళా కానిస్టేబుల్స్ ,స్పెషల్ పార్టీలు / ఇతర సిబ్బంది దాదాపు 1300 మంది బందోబస్తులో విధులు నిర్వహించడం జరుగుతుంది.



## నేదునూరు లో మహాత్మ జ్యోతిరావు గారి పూలే 198వ జయంతి నిర్వహించిన మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్

కందుకూరు, ఏప్రిల్ 11,(ప్రజా కలం)

కందుకూరు మండల కేంద్రం నేదునూరు యువజన సంఘాల ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు గారి పూలే 198వ జయంతి నేదునూరు గ్రామంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వెట్టిచాకిరి పోవాలని అందరూ చదవాలని అనేక ఉద్యమాలు చేసినటువంటి నాయకులు జ్యోతిరావు గారి పూలే గారు అన్నారు. ప్రపంచ మేధావులలో ఒకరైన అంబేద్కర్ గారి నా గురువు మహాత్మ జ్యోతిరావు పూలే అని ప్రకటించుకున్నారు.అటువంటి జ్యోతి రావు పూలే విగ్రహాన్ని నేదునూరు గ్రామంలో రాజకీయాలకతీతంగా కులాల కతీతంగా అందర్నీ కలుపుకొని విగ్రహాన్ని పెడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్, దేవదాయ కమిటీ చైర్మన్ రూప్ చందర్,కుమార్ యు సాయిలు, సోమరాజు, వెంకటేష్,వంగూరు యాదయ్య, ఇగిరిశెట్టి నరసింహ, మర్ల ఆంజనేయులు, కే రాములు, ఎం యాదయ్య,భాస్కర్,యువజన సంఘాల నాయకులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# గాడి తప్పిన మున్సిపల్

-పది రోజులుగా డిప్యూటీ కమిషనర్ పదవి ఖాళీ

-ఇంచార్జి అధికారుల ఇష్టారాజ్యం






మున్సిపల్ కార్యాలయంలో ఖాళీగా దర్శనమిస్తున్న డిప్యూటీ కమిషనర్ కుర్చీ

నిజామాబాద్ ఏప్రిల్ 11
(ప్రజా కలం ప్రతినిధి ముదస్సర్ అలీ

నిజామాబాద్ మున్సిపల్లో పరిపాలన గాడి తప్పింది. మున్సిపల్లో కీలకమైన విభాగాలకు చెందిన అధికారులు లేకపోవడంతో సేవలు స్తంభిం చిపోతున్నాయి. కేవలం కింది స్థాయి ఉద్యోగులు మాత్రమే విధుల్లో ఉంటున్నారు. కీలకమైన అధికారులు అందుబాటులో లేకపోవడంతో నిత్యం బల్దియా కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చి వెళ్తుండే వారికి సేవలు అందడం గగనంగా తయారైంది. వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగుల పరిస్థితి ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా తయారైంది. గత పది రోజుల క్రితం మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రాజేంద్రకుమార్ పదవి విరమణ చేశారు. ఆయన గత కొన్ని నెలలుగా మున్సిపల్ లోని కీలక రెవెన్యూ శాఖలో అన్ని తానై కీలకంగా వ్యవహరించారు. ఈ మేరకు మార్చి 30న ఆయన పదవి విరమణ చేశారు. అప్పటి నుంచి డిప్యూటీ కమిషనర్ పదవి కాలిగా ఉండడం గమనార్హం. మున్సిపల్ లోని రెవెన్యూ విభాగం అస్తవ్యస్తంగా తయారైంది. మున్సిపల్కు ప్రధాన ఆదాయ వనరుగా ఉంటున్న ఆస్థి పన్ను, నల్లా పన్ను, ట్రేడ్ లైసెన్స్ ఫీజు, ఇతర ఫీజులను ఈ విభాగానికి చెందిన ఉద్యోగులు వసూలు చేయాల్సి ఉంటుంది.ఏ రోజుకు ఆరోజు లక్ష్యాన్ని నిర్ణయించుకొని వసూలు చేస్తేనే మున్సిపల్కు జనరల్ ఫండ్ జమ అవుతోంది. ఆనిధులతో అవసరమైన అభివృద్ధి పనులు, సిబ్బంది వేతనాలు, ఇతర సంక్షేమ కార్యక్రమాలను నిర్వర్తించే వీలుంటుంది. కీలకమైన విభాగం అస్తవ్యస్తంగా మారడం వల్ల ఇబ్బందులు చోటుచేసుకుం టున్నాయి. మున్సిపల్ రెవెన్యూ అధికారిగా వ్యవహరించిన నరేందర్ ఏసీబీ కేసులో ఇరుక్కొని జైలు పాలయ్యాడు. దీంతో కొన్ని రోజులు ఈ విభాగం ఆలనా పాలనా చూసే వారు కరువయ్యారు. ఎట్టకేలకు ఒకరికి ఇన్చార్జి బాధ్యతలను ఇతరులకు ఉన్నతాధి కారులు అప్పగించారు. ఆయన కొన్ని రోజులకే ఆ పదవి నుంచి తప్పుకోగా రెవెన్యూలోని విభాగంలోని ఖదీర్ అనే అధికారికి ఇంచార్జి రెవెన్యూ ఆఫీసర్ బాధ్యతలు అప్పగిం చారు. మూడు నెలల క్రితం ఆయన ఇన్చార్జిగా ఉన్న మున్సిపల్ కార్యాలయంలో ఉండడంలేదనే ఆరోపణలు వెలువెతుతున్నాయి. ఇంచార్జి రెవెన్యూ ఆఫీసర్గా బాధ్యతలు చేపట్టిన నుంచి ఇప్పటి వరకు ప్రత్యేక ఛాంబర్ లేకపోవడంతో వచ్చే ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. ఆయన కేవలం ఆర్టీఏ విభాగంలోని వ్యాహారాలు మాత్రమే చేస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి. అలాగే గత కొన్ని నెలలుగా కొత్తగా ఇంటి నిర్మాణం చేపట్టిన వారికి కనీసం నెంబర్లు, న్యూ అసిస్మెంట్లు, మ్యుటేషన్లు అవ్వడం లేదనే ఆరోపణలున్నాయి.

## మహిళల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేసిన మహనీయులు పూలే

### జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

బాలాపూర్, ఏప్రిల్ 11,(ప్రజా కలం)

మహిళల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేసిన మహనీయులు పూలే అని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు.మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ చౌరస్తాలో మహనీయుడు జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు. జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి, ఆయన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, జ్యోతిరావు పూలే మహిళల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశారని, విద్యకు పెద్దపీట వేసి నూతన మార్గాలను చూపించారని కొనియాడారు. వారి ఆలోచనలకే కొనసాగింపుగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్





తెలంగాణలో 1000 గురుకులాల్ని ప్రారంభించారని, అందులో 600 గురుకులాలు ప్రత్యేకంగా బాలికల కోసం ఏర్పాటు చేశారని వెల్లడిం చారు. దండేసి దండం పెట్టడం కాదు ఆశయాన్ని సాధించినప్పుడే ఆయనకు అదే ఘన నివాళి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని జ్యోతిరావు పూలే గారి సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, దిండు భూపేష్ గౌడ్,, సిద్దాల బీరప్ప, అర్కల భూపాల్ రెడ్డి, శీను నాయక్, దీప్లాల్ చౌహాన్, అనిల్ యాదవ్, రమేష్, విజయ్, దయానంద్, మహిళా అధ్యక్షురాలు సునీత, సుర్విలత తదితరులు పాల్గొన్నారు.

## తండా ప్రజల భూ సమస్యను పరిష్కరించి గిరిజనుల భూములు గిరిజనులకు ఇవ్వాలి

- గిరిజన సమాఖ్య రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జర్పుల శివ ప్రచండ



బాలాపూర్, ఏప్రిల్ 11, (ప్రజా కలం)

చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లి మండలంలో గల కొండకల్ తాండలో గిరిజనుల ఆధ్వర్యంలో జరుగుతున్న నిరాహార దీక్షలు నేటికీ 91 రోజులకు చేరుకుందని తెలంగాణ గిరిజన సమాఖ్య నేతలు సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా గిరిజన సమాఖ్య రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జర్పుల శివప్రచండ మాట్లాడుతూ కొండకల్ తండాలో వివిధ సర్వే నంబర్లలో గల భూములు గిరిజనులకు చెందినవి కాగా అమాయక గిరిజన ప్రజలని మాయ మాటలు చెప్పి వారికి సంబంధించిన భూములను కొన్ని సంస్థలు కొంతమంది వ్యక్తులు తమ చేతిలోకి అక్రమంగా తీసుకుని గిరిజనులకు అన్యాయం చేస్తున్నారని, గిరిజనులకు సంబంధించిన భూములు గిరిజనులకే దక్కాలని సమస్యలను పరిష్కరించాలని నేటికీ 91రోజులుగా నిరాహార దీక్షలు చేస్తున్న కొండకల్ తండా ప్రజల సమస్యలు నేటి సమాజానికి కనపడడం లేదని వినపడడం లేదని ప్రభుత్వం సత్వరమే చొరవ తీసుకుని సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వం గిరిజన సమస్యలపై స్పందించాలని డిమాండ్ చేశారు.గిరిజన సంఘాలు అన్నీ కూడా నిశితంగా సమస్యలు గమనిస్తున్నాయని సహనాన్ని పాటిస్తున్నాయని అనవసరంగా రెచ్చగొట్టకూడదని అన్నారు... తెలంగాణ ప్రాంతంలో తెలంగాణ సాయుధ పోరాటంలో భూ పోరాటాలు జరిగాయని పేద ప్రజలకు లక్షల ఎకరాల భూములు నాడు పంచారని అటువంటి విప్లవ పోరాటం చరిత్ర కలిగిన తెలంగాణలో అన్యాయం జరిగితే సహించేది లేదని గిరిజనుల భూములు గిరిజనులకు దక్కేంత వరకు పోరాడుతామని భవిష్యత్తులో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని అందరూ పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాత్లావత్ లక్ష్మణ్ నాయక్, మాజీ వార్డ్ మెంబర్ రవి రాథోడ్, శంకర్ రాథోడ్, చందర్ నాయక్, ఎం.సత్యనారాయణ, కె. వసుంధర, మూడావత్ చంద్రకళ, శంకరమ్మ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరం చౌరస్తాలో ట్రాఫిక్ తో ప్రజల ఇబ్బందులు పట్టవా?

### మహేశ్వరం చౌరస్తాలో ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయాలి

### నిత్యం ట్రాఫిక్ తో ఇబ్బందులు పడుతున్న ట్రాఫిక్ పోలీసులకు సమస్యలు పట్టవా

### ట్రాఫిక్ సమస్యతో మహేశ్వరం వాహనదారులు ఇబ్బందులు పడాల్సిందేనా

### తక్షణమే మహేశ్వరంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కారం చేయాలని వాహనదారుల విజ్ఞప్తి

మహేశ్వరం, ఏప్రిల్ 11,(ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలో చౌరస్తాలో నిత్యం ట్రాఫిక్ తో మహేశ్వరం మహాకార్లు ప్రతిరోజు ఇబ్బందులు పడుతున్న మహేశ్వరం ట్రాఫిక్ పోలీసులకు పట్టదా అని వాహనదారులు ప్రశ్నిస్తున్నారు.మహేశ్వరం మండల కేంద్రంలోని ట్రాఫిక్ జామ్ కావడంతో ప్రయాణికులకు చాలా ఇబ్బందికరంగా మారిందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలోని చౌరస్తా నుండి తిమ్మాపూర్, పుల్ మామిడి, తుమ్మలూరు, మహేశ్వరం గేట్ వెళ్లాల్సిన వాహనాలు మండల కేంద్రంలోని చౌరస్తా నుంచి పోవాల్సి వస్తుంది చౌరస్తా ఇరుకుగా ఉండటం వల్ల ప్రయాణికులకు చాలా ఇబ్బందిగా మారింది ట్రాఫిక్ జామ్ కావడంతో గంటల తరబడి టైం వేస్ట్ అవుతుంది వివిధ నగరాలలో ఉద్యోగాలకు వెళ్లాల్సిన వాహనదారులు ట్రాఫిక్ జామ్ కావడంతో నాన్న ఇబ్బందులు పడుతున్నారు.ఒకపక్క వాణిజ్య సముదాయాలు మరోపక్క పూల షాపులు ఫండ్ల షాపులో ఉండడంతో వాహనదారులకు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా ఇరుకు రోడ్డులో వెడల్పు చేసి చేయాలని ఆర్ అండ్ బి అధికారులు స్థానిక ఎమ్మెల్యే,ఎంపీ,స్పందించి ఈ చౌరస్తాలో రింగ్ నిర్మించాలని అలాగే సిగ్నల్స్ పెట్టి ఒక ట్రాఫిక్ పోలీసులు ఏర్పాటు చేయాలని వాహనదారులకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలని ప్రయాణికులు కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించిన సమస్యలను పరిష్కారం చేయాలని వాహనదారులు కోరుతున్నారు.






## నార్సింగి మున్సిపల్ లో జ్యోతిరావ్ పూలె జయంతి వేడుకలు

### నార్సింగి మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు మెండే నాగేష్

రాజేంద్రనగర్ , ఏప్రిల్ 11,(ప్రజా కలం)

భారతీయ జనతా పార్టీ నార్సింగి మున్సిపాలిటీ అధ్యక్షుడు ఆధ్వర్యంలో జ్యోతిరావ్ పూలె జయంతి సందర్భంగా వారి ఫోటో కు పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో నార్సింగి మున్సిపాలిటీ అధ్యక్షులు మెండే నాగేష్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు జి శివరాజ్, మాజీ అధ్యక్షులు బిక్షపతి గారు, మాజీ కౌన్సిలర్ ఆదిత్య రెడ్డి,బుచ్చిరెడ్డి, శేఖర్ అప్ప, సాయి కిరణ్ బీజేపీ, కృష్ణ, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ రాష్ట్ర ఉత్సవాల కమిటీ కన్వీనర్ గా ఎర్రమల్ల మొగిలన్న మహా ర్యాలీని జయప్రదం చేయండి

### - ఎర్రమల్ల మొగిలన్న

ఎల్బీనగర్, ఏప్రిల్ 11,(ప్రజాకలం)

ఏప్రిల్ 14న, ప్రపంచ మేధావి,భారతరత్న, రాజ్యాంగ నిర్మాత, ఈ దేశానికి దిశ నిర్దేశాన్ని చూపించిన మహనీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా





భీమ్ మహా ర్యాలీని జయప్రదం చేయలని అంబేద్కర్ రాష్ట్ర ఉత్సవాల కమిటీ కన్వీనర్ ఎర్రమల్ల మొగిలన్న పిలుపునిచ్చారు. హైదరాబాద్ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్, మాదిగ జెఏసి వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవాల కమిటీ చైర్మన్ గా మీసాల మల్లేష్ ఉత్సవాల కమిటీ కోఆర్డినేటర్ రాపోలు రాములు అంబేద్కర్ రాష్ట్ర ఉత్సవాల కమిటీ కన్వీనర్ ఎర్రమల్ల మొగిలన్న ను ఎన్నుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కమిటీలో సభ్యులంతా ఏప్రిల్ 14న, అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించాలని, జై భీమ్ ర్యాలీ తీయాలని నిర్ణయించడం జరిగింది. ఈ ర్యాలీ ఏప్రిల్ 14న సాయంత్రం నాలుగు గంటలకు భాషీర్ భాగ్ బాబు జగజీవన్ రామ్ విగ్రహం నుండి 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం వరకు ఉంటుంది కావున ఈ ర్యాలీలో అనుబంధ సంఘ నాయకులు కార్యకర్తలు, కవులు,కళాకారులు, మేధావులు, విద్యార్థులు, తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలు పాల్గొని ఈ ర్యాలిని జయప్రదం చేయలని కోరారు.

## మహాత్మ జ్యోతిబాపూలే 198వ జయంతి వేడుకలు

### దళిత నాయకులు తిమ్మని గిరీష్

బాలాపూర్, ఏప్రిల్ 11,(ప్రజా కలం )

మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రం లో బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే 198వ జయంతి సందర్భంగా ఆ




మహాత్మునికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు తిమ్మని గిరీష్ మాట్లాడుతూ విద్య లేనందున జ్ఞానంలేకుండా పోయిందని జ్ఞానం లేనందున నైతికత లేకుండా పోయిందని నైతికత లేనందున ఐక్యత లేకుండా పోయిందని ఐక్యమత్యం లేనందున శక్తి లేకుండా పోయిందని శక్తి లేనందున శూద్రులు అణచివేయబడ్డారు ఇన్ని అనర్థాలకు కేవలం విద్య లేకపోవడం వలన జరిగిపోయాయని అన్నారు. నేటి బహుజనులను విద్యావంతులు చేయడానికి తన జీవితాన్ని ధారపోసినా మహనీయులు మహాత్మా జ్యోతిబా పూలే అని తెలియజేసారు .ఈ కార్యక్రమంలో జొన్నాడ జంగయ్య, గడ్డం వెంకటేష్, అంజా బాల్రాజ్, నీరుడు శ్రీరాములు కమిటీ అధ్యక్షులు జొన్నాడ నర్సింగ్ రావు,పగడల ఉమేష్, గూడూరు నాగార్జున, మరాటి నరసింహారావు గురువును జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణం భక్తుల ఆధ్యాత్మిక అభివృద్ధికి నాంది


### ఆంజనేయస్వామి ఆలయ శంకుస్థాపన మహొత్సవంలో పాల్గొన్న అందెల శ్రీరాములు యాదవ్

మహేశ్వరం, ఏప్రిల్ 11,(ప్రజా కలం)

ఆలయ నిర్మాణం భక్తుల ఆధ్యాత్మిక అభివృద్ధికి నాంది పలుకుతుందని మహేశ్వరం



బీజేపీ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు.మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ రావిరాల గ్రామంలో శ్రీ రామాంజనేయ భజన మండలి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించబోయే శ్రీ రామాలయం ఆంజనేయస్వామి ఆలయం నిర్మాణం కొరకు నిర్వహించినటువంటి శంకుస్థాపన మహొత్సవానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ ఆలయ నిర్మాణం భక్తుల ఆధ్యాత్మిక అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు శివకుమార్ గౌడ్, కాంటెకర్ మధుమోహన్, బోధ యాదగిరి రెడ్డి, రాజమోని రాజు ముదిరాజ్, రామచంద్రారెడ్డి, రంగారెడ్డి జిల్లా దిశా కమిటీ సభ్యులు అంబోజి శ్రీనివాస్, వెంకటాచారి, లింగం నరసింహ, నవీన్ చారి, ధనుంజయ్ గౌడ్, ఆంజనేయులు, కిషన్ గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## తన జీవితాన్ని దారపోసిన సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే

### మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి

మహేశ్వరం, ఏప్రిల్ 11,(ప్రజా కలం)

సమాజంలోని కులపరమైన వివక్షను, అన్యాయాలను రూపుమాపడానికి తన జీవితాన్ని దారపోసిన సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు లాజర్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి హాజరై వారి చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఏనుగు జంగారెడ్డి, రాష్ట్ర ఎస్సీలు కన్వీనర్ నందిగామ నరసింహ, మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మెన్ కృష్ణ నాయక్, శివగంగ దేవాలయ చైర్మెన్ అల్లే కుమార్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య, కాకీ ఈశ్వర్ ముదిరాజ్, రఘుపతి, ఆవుల యాదయ్య , రాజు నాయక్ శివ, స్వర్ణ కంటి సుభాష్, నారాయణ ,జయమ్మ, శివ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బడంగ్పేట్ మున్సిపల్ అక్రమాలపై ఉప్పలమ్మ తల్లికి వినతిపత్రం

### బీజేపీ నేత రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వినూత్న పోరాటం

బాలాపూర్, ఏప్రిల్ 11,(ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ సమీపంలోని ఉప్పలమ్మ తల్లి దేవాలయంలో మున్సిపల్ పరిధిలో జరుగుతున్న అనేక అక్రమాలపై ప్రజల మౌలిక సదుపాయాల సమస్యలపై భారతీయ జనతా పార్టీ బదంగ్‌పేట్ శాఖ అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో



తల్లిదేవికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ భూముల కబ్జాలు: రోడ్లు, నాలాలు, పార్కుల స్థలాలు అక్రమంగా ఆక్రమించబడి ఉన్నాయి. అధికారుల నిర్లక్ష్యం వల్ల వీటిపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు.శివ సాయి నగర్ డ్రైనేజ్ సమస్య: గత కొన్ని సంవత్సరాలుగా తీవ్రమైన డ్రైనేజ్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.ఎం.సి.ఆర్ కాలనీలో రోడ్డు కబ్జా అక్కడ రోడ్డు స్థలాన్ని అక్రమంగా ఆక్రమించి వ్యాపార గదులు నిర్మించబడిన ఘటనపై రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్, బడంగ్‌పేట్ మున్సిపల్ కమిషనర్, హైడ్రా జోన్ కమిషనర్, శాసనసభ సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి కి అనేక ఫిర్యాదులు ఇచ్చినా స్పందన లేకపోవడం నిరాశ కలిగిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రజల్లో ఉన్న నమ్మకం ప్రకారం, సాక్షాత్తు భగవంతుడే వచ్చి ఎం.సి.ఆర్ కాలనీలో అక్రమంగా నిర్మించిన ఆ రోడ్డు పైకప్పును గాలి రూపంలో తొలగించాడని భావిస్తున్నారు. ఇది అధికారాల వైఫల్యానికి దేవుడిచ్చిన హెచ్చరికగా ప్రజలు అభిప్రాయపడుతున్నారని అన్నారు.

## బిజెపి నేతల బస్తీ చలో అభియాన్ కార్యక్రమం...

ఎల్లారెడ్డి ఏప్రిల్ 11 ప్రజా కలం ప్రతినిధి : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఎల్లారెడ్డి పట్టణం లోని గాంధీ చౌక్ వద్ద శుక్రవారం బస్తీ చలో అభియాన్ కార్యక్రమం నిర్వహించినట్లు ఆ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు రాజేష్, నర్సింలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని గాంధీ చౌక్ వీధిలో కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారిని కలిసి మాట్లాడించడం జరిగింద న్నారు. రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న టువంటి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించామన్నారు. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ సర్పంచ్ బత్తిని దేవేందర్, మండల ప్రధాన కార్యదర్శి నరేష్, బీజేవైఎం మండల అధ్యక్షులు మహేందర్, పట్టణ అధ్యక్షులు శంకర్, మాజీ ఎంపీపీ నక్క గంగాధర్, మాజీ మండల అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షులు సతీష్,మండల ఉపాధ్యక్షులు రాములు, వెంకటరెడ్డి, ఓ బి సి మండల అధ్యక్షులు సాయిలు, కిసాన్ సెల్ అధ్యక్షులు సంగారెడ్డి, సీనియర్ నాయకులు రాములు, సాయి రెడ్డి, శ్రీనివాస్, నరసింహారెడ్డి, లక్ష్మారెడ్డి,గజానంద్,శివ, ఆంజనేయులు, రావుల కిష్టయ్య, మహిళా నాయకురాలు సుజాత, ఆయా గ్రామాల బూత్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.






## అగ్రవర్ణాలకు వ్యతిరేకంగా పోరాడిన దీశాలి పూలే


ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 11(ప్రజా కలం):

మహాత్మ జ్యోతిరావు పూలే గొప్ప సామాజిక విప్లవకారుడని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సామేలు అన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో పూలే 198వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సామేలు మాట్లాడుతూ.. మహాత్మ జ్యోతిరావు పూలే గొప్ప సామాజిక విప్లవకారుడని కొనియాడారు. మహారాష్ట్ర పూణేలో 1827 ఏప్రిల్ 11న జన్మించారు. సంస్కరణ ఉద్యమాలు, కుల వివక్షకు వ్యతిరేకంగా అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాంతం కృషి చేశారని తెలిపారు. మహిళలకు విద్య కావాలని తన భార్య సావిత్రిబాయి పూలేకు చదువు నేర్పి మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా చేసిన గొప్ప ఆదర్శమూర్తి అని కీర్తించారు. ఆనాటి సమాజంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళలకు చదువు లేని కాలంలో చదువు అందరికి కావాలని అగ్రవర్ణాలకు వ్యతిరేకంగా పోరాడిన దిశాలి అన్నారు. సతీసహగమనం, బాల్యవివాహాలు, వితంతు వివాహాలు, అంటరానితనం, కుల వివక్షకు వ్యతిరేకంగా, సమానత్వం కోసం అనేక సంస్కరణల కోసం పాటు పాడిన గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారు. జ్యోతిరావు పూలేను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన గురువుగా భావించి భారత రాజ్యాంగాన్ని రచించారు. కేంద్రంలో బీజేపీ నేతృత్వంలో నరేంద్రమోడీ అధికారులకు వచ్చిన తర్వాత రాజ్యాంగంపై దాడి చేస్తున్నారు. కులం, మతం పేరుతో దౌర్జన్యాలకు ఒడిగడుతున్నారని అన్నారు. మతం పేరుతో మైనార్టీల పైన దళితుల పైన దాడులు జరుగుతున్నాయి. మతోన్మాద దాడులను ప్రతిఘటించడమే మహాత్మ జ్యోతిరావు పూలేకు మాంసం ఇచ్చే నిజమైన నివాళులు అన్నారు. ఏప్రిల్ నెలను మహనీయుల మాసంగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈనెల 27న ఇబ్రహీంపట్నంలో మహనీయుల జనజాతరను నిర్వహిస్తున్నామని దీనిని ప్రజలు జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి, మండల కార్యదర్శి బుగ్గరాములు, జిల్లా నాయకులు జంగయ్య, జగన్, మున్సిపల్ కార్యదర్శి ఎల్లేశ, మండల నాయకులు వెంకటేష్, ఆనంద్, ముసలయ్య, ప్రభుదాస్, పోచమని కృష్ణ, వీరేష్, విగ్నేష్, స్కైలాబ్, రాఘవేందర్, నరసింహ, యాదగిరి, స్వామి, బిక్షపతి, తరంగ్, శ్రీకాంత్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## మీర్పేట్ లో మహాత్మ జ్యోతిరావు పూలే 199 వ జయంతి వేడుకలు

### - జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన బీజేపీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి తులసి ముఖేష్ ముదిరాజ్



బాలాపూర్, ఏప్రిల్ 11,(ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రం మీర్పేట్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి తులసి ముఖేష్ ముదిరాజ్ గారి ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే గారి 199 వ జయంతి సందర్భంగా మీర్పేట్ చౌరస్తాలో ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది.

ఈ సందర్భంగా అధ్యక్షుడు బిక్షపతి చారి మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే ఒక భారతీయ సామాజిక కార్యకర్త, మేధావీ, కుల వ్యతిరేక సామాజిక సంస్కర్త, మహారాష్ట్రకు చెందిన రచయిత, అతను కులం పేరుతో తరతరాలుగా, అన్ని రకాలుగా అణిచివేతకు గురైన బడుగు, బలహీనవర్గాల ప్రజలకు ఆత్మ స్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడి, సాధికారత కల్పనకు కల్పనకు కృషిచేసిన . .మహనీయుడు. అతను భారతదేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా కోట్లాది ప్రజానీకం కోసం, పేద, అణగారిన, అంటారని ప్రజల హక్కుల కోసం పోరాడిన యోధుడు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మీర్పేట్ కార్పొరేషన్ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏ భీమ్ రాజు , ఇంద్రావత్ రవి నాయక్ , లీల రవి నాయక్ , జిల్లెల్ల ప్రభాకర్ రెడ్డి, ఓబీసీ రాష్ట్ర నాయకులు చిల్లంపల్లి రాజశేఖర్ , జిల్లా మజ్దూర్ సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి , కాసోజు అర్పిత , సాదు వేణుగోపాల్ రెడ్డి మల్లేష్ , సిద్ధల శ్రీనివాస్ ,దామోదర్ రెడ్డి ,మల్లికార్జున్., భాస్కర్, ప్రసాద్,రాజు చారి.శశి గారు, మున్సిపల్ సుప్రవేధర్ బాలకృష్ణ ఇంద్రసేనారెడ్డి బిజెపి రాష్ట్ర జిల్లా మున్సిపల్ నాయకులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేద్దాం

### జై బాపు,జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొన్న మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ సభవత్ కృష్ణా నాయక్

మహేశ్వరం,ఏప్రిల్ 11,(ప్రజా కలం)

భారత రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేద్దాం అని మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ సభవత్ కృష్ణా నాయక్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు కందుకూరు మండలం ధన్నారం, చిప్పలపల్లి, మురళీనగర్, ధావుద్ గూడ తాండ, పెద్దమ్మతాండ గ్రామాలలో నిర్వహించిన జై బాపు, జై భీమ్ జై సంవిధాన్ గడప గడప కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ సభవత్ కృష్ణా నాయక్, మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి మాట్లాడుతూ జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ నినాదంతో కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని పరిరక్షిస్తుందని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని,రాజ్యాంగాన్ని అవహేళన చేస్తున్న మోడీ ప్రభుత్వం విధానాలను వివరించారు, అలాగే రాహుల్ గాంధీ భారత్ జోడయాత్ర ద్వారా దేశ ప్రజలను ప్రేమ,సమానత్వం గురించి చైతన్యవంతం చేశారని అన్నారు. 11ఏళ్లుగా రాజ్యాంగాన్ని రాజ్యాంగ విలువలని కాలగర్భంలో కలిపేసే ప్రయత్నం బిజెపి చేస్తుందని మండిపడ్డారు. జనవరిలో పార్లమెంట్ వేదికగా కేంద్ర మంత్రి అమిత్ షా అంబేద్కర్ పై చేసిన వాక్యలపై అభ్యంతరం వ్యక్తం చేశారు రాజ్యాంగ విలువలని గౌరవిస్తూ రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత కాంగ్రెస్ పార్టీ



తీసుకుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ యండి అఫ్జల్ బేగ్,మండల్ యూత్ అధ్యక్షులు సౌడపు వెంకటేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యాదయ్య, బీసీ సెల్ అధ్యక్షులు సరికొండ జగన్,యస్సి సెల్ అధ్యక్షులు కత్తుల వెంకటేష్,మండల్ వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ అజీజ్, జనరల్ సెక్రటరీ వరికుప్పల బాబు, సీనియర్ నాయకులు సరికొండ పాండు,చిర్ర సాయిలు, చిప్పలపల్లి సుజాత,శేఖర్ రెడ్డి,బుక్క పాండురంగ రెడ్డి,జాపాల బలరాం,రూప్ల నాయక్, సభవత్ లచ్చ నాయక్,బిచ్య నాయక్,గాదె కుమార్, శేరిగూడెం ప్రభాకర్,ధన్నారం నర్సింహా, మిగడీ యాదగిరి, శేఖర్, ధనరాజ్, బాలరాజ్, కుమార్, శంకర్ నాయక్, భాస్కర్ నాయక్, జంగయ్య, రవి నాయక్, సంతోష్ నాయక్ శ్రీనివాస్, నవీన్,ఫాయుమ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

ఎల్లారెడ్డి ఏప్రిల్ 11 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి ఎమ్మార్పీఎస్ పట్టణ, మండల కమిటీల ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని ఇంద్రనగర్ కమ్యూనిటీ భవనం దగ్గర మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళల విద్య అభ్యున్నతికై కృషిచేసి, బహుజనవర్గాల ఉన్నతికి పాటుపడిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శివానందం మాదిగ, రాష్ట్ర సీనియర్ నాయకులు కంతి పద్మారావు మాదిగ, సీనియర్ నాయకులు సామెల్ మాదిగ, సలహాదారులు మానేయ మాదిగ, రాజు మాదిగ, పోచయ్య మాదిగ, రాజు, పట్టణ కమిటీ అధ్యక్షులు నరేష్ మాదిగ, ఉపాధ్యక్షులు సాయిబాబు మాదిగ, అబ్దుల్ రజాక్ తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్ష యంత్రాల ప్రారంభం

ఎల్లారెడ్డి ఏప్రిల్ 11 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి ప్రభుత్వాసుపత్రిలో రాష్ట్ర క్షయ అధికారి పంపించిన క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసే యంత్రాలను శుక్రవారం ప్రారంభించినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఈ రవీంద్ర మోహన్ తెలిపారు. ఈ యంత్రాలు రావడం



వల్ల రోగులకు ఎంతో అవసరంగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిపిఎం శోభ, డిపిఎం సుధాకర్, ఎస్ టి ఎస్ విజయ్, ల్యాబ్ టెక్నీషియన్ సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా మహాత్మ జ్యోతి బాపూలే 198 వ జయంతి....

ఎల్లారెడ్డి ఏప్రిల్ 11 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని చరిత్ర విభాగం, జాతీయ సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం మహాత్మ జ్యోతిబాపూలే 198 వ జయంతి ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మి నారాయణ తెలిపారు. కళాశాలలో జరిగిన జ్యోతి బా పూలే జయంతి సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఇ లక్ష్మి నారాయణ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం చంద్ర కాంత్, కళాశాల టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థిని




విద్యార్థులు జ్యోతి బా పూలే ఫొటోకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ లక్ష్మి నారాయణ మాట్లాడుతూ భారత దేశంలో బాలికలకు చదువును ఫోకస్ చేసిన మహనీయుడు జ్యోతి బాపూలే అని కొనియాడారు. విద్యార్థులు ఎడ్యుకేషన్ అనే వెపన్ ను సక్రమంగా ఉపయోగించుకోవాలని విద్యార్థులకు గుర్తు చేసారు. చదువు యొక్క గొప్ప తనం గురించి విద్యార్థులకు ప్రిన్సిపాల్ వివరించారు. విద్యార్థులు కళాశాలలో ప్రతి రోజు ఇంగ్లీష్ మాట్లాడా లన్నారు. విద్యార్థుల కొరకు ఇంగ్లీష్ న్యూస్ పేపర్ హిందూ ను వేయిస్తున్నామని తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం చంద్ర కాంత్ మాట్లాడుతూ వర్ణ సిస్టం ద్వారా, గుప్తుల కాలం నుండి కులం ప్రారంభం అయ్యాయని తెలిపారు. దురాచారాలను రూపు మాపడానికి జ్యోతి బా పూలే ఎంతో కృషి చేశారన్నారు. అట్టడుగున ఉన్న వారిని చదువు ద్వారా గొప్పగా తీర్చిదిద్దాలని జ్యోతి బా పూలే ఆచరణ లోనికి తీసుకు వచ్చాడన్నారు. 1848 లో వితంతువులకు కొరకు, మహిళల విద్య కొరకు జ్యోతి బా పూలే ఎంతో కృషి చేసారని వైస్ ప్రిన్సిపాల్ తెలిపారు. కళాశాల టీఎస్ కేసి కన్వీనర్ శివ కుమార్ మాట్లాడుతూ చదువు ద్వారా మాత్రమే సమాజంలో గొప్ప వ్యక్తిత్వాన్ని అలవాటు చేసుకోవచ్చని తద్వారా గొప్ప ఉద్యోగాలు సాధించవచ్చు అని తెలిపారు. అనంతరం పలువురు అధ్యాపకులు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే విద్యాభివృద్ధికి చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల జాతీయ సేవా సమితి అధికారి రాణి, అధ్యాపకులు డాక్టర్ నాగానిక, డాక్టర్ అరుణ్ కుమార్, డాక్టర్ గంగారెడ్డి, డాక్టర్ సిద్దురాజు,కృష్ణ ప్రసాద్, శశిధర్, రాణి, సంతోష్, మోయిన్, సంగీత,కీర్తి స్వప్న,దశరథ్,కిరణ్ కుమార్,మహమూద్, కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐదో రోజుకు చేరిన ఎన్ఎస్ఎస్ క్యాంప్

**- పిపివి లో చెట్లకు నీరు పోసి, ఇంటింటి సర్వే చేసిన వాలంటీర్లు**

**- వాలంటీర్లకు మహిళా భద్రతపై అవగాహన కల్పించిన షీ టీమ్ పోలీసులు**

ఎల్లారెడ్డి ఏప్రిల్ 11 ప్రజా కలం ప్రతినిధి : ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎల్లారెడ్డి ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ఆధ్వర్యంలో హాజీపూర్ తండాలో కొనసాగుతున్న క్యాంపు శుక్రవారం నాటికి ఐదో రోజుకు చేరింది. 5వ రోజు క్యాంపులో ఉన్న వాలంటరీస్ కు షీ టీమ్ పోలీసులు




సమాజంలో మహిళలు, బాలికలపై జరుగుతున్న వేధింపులు, వాటికి గల కారణాలు, స్త్రీలకు సమాజంలో ఇవ్వాల్సిన గౌరవం వంటి పలు అంశాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా యువత ఎలాంటి మత్తు పదార్థాలకు అలవాటు పడకూడదని సూచించారు. అనంతరం వాలంటీర్లు మధ్యాహ్నం గ్రామంలో ఉన్న పల్లె ప్రకృతి వనంలో చెట్లకు నీరు పోశారు. సాయంత్రం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కుటుంబ సభ్యుల వివరాలు తెలుసుకుంటూ సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రకాష్, షీ టీం సభ్యులు సుప్రజ, శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ చంద్రకాంత్, వాలంటరీలు పాల్గొన్నారు.

### సమానత్వం కోసం జీవితాన్ని దారపోసిన గొప్ప యోధు మహాత్మ జ్యోతిరావు పూలే

## విద్యతోనే సమాజంలో మార్పు, మూఢ నమ్మకాలకు చెక్

కంటోన్మెంట్ :ఏప్రిల్ 11 ప్రజా కలం ప్రతినిధి

కంటోన్మెంట్ నియోజకవర్గంలో మహాత్మా జ్యోతిరావ్ పూలే 198వ జయంతి సందర్భంగా బోయిన్ పల్లి చౌరస్తాలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకలలో స్థానిక నేతలు పాల్గొని మహాత్మా జ్యోతిరావ్ పూలేకు నివాళులు అర్పించారు.మహాత్మా జ్యోతిరావ్ పూలే గొప్ప సంఘసంస్కర్త, విద్యావేత్త అని కొనియాడారు. బడుగు బలహీనుల జీవితాలలో వెలుగులు నింపడానికి కృషి చేశారని స్పష్టం చేశారు. సమాజం లో సమానత్వం కోసం తన జీవితాంతం పోరాటం చేసిన యోధుడని పలువురు నేతలు కొనియాడారు. 200 ఏళ్ళ క్రితమే సమాజంలో ఉన్న వివక్ష, మూఢ ఆచారాల పై పోరాటం చేసిన మహాను బావుడు పూలే అని తెలిపారు. విద్యతోనే సమాజం మారుతుందని బలంగా నమ్మి, ప్రతి ఒక్కరికి విద్యను పంచి, అందించడానికి అనేక పాఠశాలలు ఏర్పాటు చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. బాలికల కోసం దేశంలో మొట్టమొదట పాఠశాల ఏర్పాటు చేసిన ఘనత కూడా పూలే దంపతులకే దక్కుతుందని అన్నారు. సమాజంలో పేరుకు పోయిన కులవివక్ష,అంటరాని తనం, మహిళల పట్ల వివక్ష, సతీసహగమనంలాంటి వాటి పై ఎడతెగక పోరాటం సాగించిన వ్యక్తి అని పేర్కొన్నారు.ఆయన చేసిన పోరాటంతో స్ఫూర్తి పొందిన డా. బిఆర్ అంబేద్కర్ పూలేను తన గురువుగా ప్రకటించుకున్నారని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూలే బాటలో నడుస్తుందని, ఆశయసాధన కోసం కృషి చేస్తుందని అన్నారు. అందులో భాగంగానే రేవంత్ రెడ్డి సర్కారు కులగణన, ఎస్సీ వర్గీకరణ లాంటి చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకుని అమలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా కంటోన్మెంట్ కు చెందిన అనేక మంది నాయకులు, కార్య కర్తలు, స్థానిక ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.




## బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి మహాత్మా జ్యోతి రావు పులే

**జ్యోతి రావు పులే విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

రాజేంద్రనగర్, ఏప్రిల్ 11,(ప్రజా కలం)

మహాత్మా జ్యోతి రావు పులే 199వ జయంతి సందర్భంగా రాజేంద్రనగర్ డివిజన్ లో మహాత్మా జ్యోతి రావు పులే విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ



సందర్భంగా అయన సేవలను కొనియాడారు.అనంతరం ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి మహాత్మా జ్యోతి రావు పూలే మహాత్మా జ్యోతి రావు పూలే గారి ఆశయాలను సమాజమలోని ప్రతి ఒక్కరు కొనసాగించాలని అన్నారు. మహాత్మా జ్యోతి రావు పూలే గారు సామాజిక ఉద్యమకారుడని, గొప్ప సంఘ సంస్కర్త అని, వెనుకబడిన, అట్టడుగు వర్గాల ప్రజల్లో వెలుగు నింపిన సామాజిక తత్వవేత్త అని అన్నారు. విద్యతోనే సామజిక అభివృద్ధి సాధ్యమని, అయన చూపిన బాటలోనే అందరు నడవాలని, కుల మతాల వ్యతిరేకంగా సమానత్వం కోసం పోరాడిన మాత్ముని కృషి మరువలేనిదని అన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు వి. ఎచ్ హనుమంత్ రావు , మాజీ శాసన మండలి చైర్మన్ స్వామి గౌడ్ మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు ఆచార్య స్థానిక ప్రజా ప్రతినిధులు , మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### బడంగ్ పేట మున్సిపల్ లో

## ఇంత దారుణమా?

**శ్రీరాముని చిత్రాన్ని చింపిన బడంగ్‌పేట్ మున్సిపల్ సిబ్బంది చర్యను తీవ్రంగా ఖండించిన బడంగ్ పేట బిజెపి నాయకులు**

**హిందూ మనోభావాలకు అవమానం**

**బాలాపూర్, ఏప్రిల్ 11,(ప్రజా కలం)**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పాత గ్రామపంచాయతీ సర్కిల్ వద్ద శ్రీరామనవమి, హనుమాన్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన శ్రీరాముని పటాన్ని మున్సిపల్ సిబ్బంది చింపివేయడం హిందూ బంధువుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసే ఘోర చర్యగా భారతీయ జనతా పార్టీ ఖండించింది. ఈ ఘటనపై బీజేపీ బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి ఘాటుగా స్పందించారు.ఆరాధ్య దైవంగా పూజించే శ్రీరాముని చిత్రాన్ని చించడమేంటంటే హిందూ ధర్మంపై కుట్ర ఇది మతప్రతీకలపై అవమానకరమైన దాడి ఇటువంటి దుర్మార్గ చర్యలను బీజేపీ నిక్కచ్చిగా ఎదుర్కొంటుంది. మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతమైతే పెద్ద ఎత్తున ఉద్యమాలు, నిరసనలు చేపడతాం. భగవంతుడిపై చేసే అనాదరణను హిందువులు ఏమాత్రం సహించరు," అని హెచ్చరించారు. ఇది కేవలం స్థానిక సమస్య కాదు, మత విశ్వాసాలపై అవమానకరమైన చర్యగా చూస్తూ హిందూ సంఘాలు కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ప్రజల మనోభావాలను దెబ్బతీసే అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నడికుడ యాదగిరి, కార్పొరేటర్ రమాదేవి శ్రీనివాస్, పో రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రేసు నరసింహా రెడ్డి, కొంతం ప్రకాష్ రెడ్డి, చెరుకుపల్లి వెంకట రెడ్డి, కుంటి భాస్కర్, తీగల సురేందర్ రెడ్డి, జి మల్లేష్, ప్రవీణ్ గౌడ్, అగ్రిసెట్టి సైదులు, సాయి కిరణ్, మల్లెల మహేందర్ మరియు పెద్ద సంఖ్యలో హిందూ బంధువులు తదితరులు పాల్గొన్నారు.



## అణగారిన వర్గాలకు అక్షరదీపం జ్యోతిరావు పూలే

**జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ వర్రీ లలిత్ శంషాబాద్ మండల అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్**

శంషాబాద్, ఏప్రిల్ 11,(ప్రజా కలం)

అణగారిన వర్గాలకు అక్షర దీపం , సామాజిక సమానత్వం మహిళా హక్కుల పరిరక్షణకు బాటలు వేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే జయంతిని సందర్భంగా ఆయన విగ్రహానికి తెలంగాణ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ వర్రీ లలిత్ గారి తో కలిసి రాజేంద్రనగర్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శంషాబాద్ మండల అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ మాట్లాడుతూ అసమానతల చెర నుండి ప్రజలను విముక్తి చేసేందుకు ఆయన చేసిన కృషి అపూర్వమని ఆయన చేసిన సేవలను కొనియాడారు. పూలే గారి ఆశయాల బాటలో నడవడం మన బాధ్యత. అణగారిన వర్గాలకు, దళితులకు, మహిళలకు విద్యను అందుబాటులోకి తేవడమే నిజమైన ఘన నివాళులు అర్పించిన వారమవుతామని పేర్కొన్నారు.

భారత సమాజం అసమానతలతో నిండిన కాలంలో జన్మించిన జ్యోతిరావు గోవిందరావు పూలే (1827%-%1890) విద్యను సాధికారతకు మార్గంగా చూశారు. సామాజిక శిక్షణ ఉద్యమకారుడు, మహిళల హక్కుల కోసం పోరాడిన ఈ మహనీయుడు భారత దేశానికి అపార సేవలు అందించారు జ్యోతిరావు పూలే తన జీవితం మొత్తాన్ని అణగారిన తరగతులకు విద్యను అందించడానికే అంకితం చేశారు. ఆ కాలంలో మహిళలకు విద్య అనేది సాధ్యాసాధ్యాల మధ్య ఉండగా, ఆయన తన సతీమణి సావిత్రిబాయిని దేశంలోని తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా తయారు చేశారు. 1848లో పుణేలో మొదటి బాలికల పాఠశాలను స్థాపించడం ద్వారా మహిళా విద్యకు బీజం వేశారు. విద్యను కేవలం పుస్తకాలకే పరిమితం చేయకుండా, సామాజిక చైతన్యానికి, చైతనిక ఆలోచనలకు మార్గం చేయాలని ఆయన విశ్వాసం. బాల్యవివాహం, కులవ్యవస్థ, మహిళల అణచివేత వంటి అన్యాయాలకు ఎదురు నిలిచి, విద్య అనే ఆయుధంతో శోషణ వ్యతిరేకంగా పోరాడారు. జ్ఞానం లేకపోతే మనిషి అడుగడుగునా తడబడతాడు అనే నమ్మకంతో ఆయన ప్రవేశపెట్టిన సత్యశోధక సమాజం అనేది సామాజిక సమానత్వానికి నాంది పలికింది. అందరికీ విద్య అందే హక్కు ఉందని ఆయన స్పష్టం చేశారు. జ్యోతిరావు పూలే జీవితం మనందరికీ ఒక వెలుగుల దీపంగా మారింది. ఆయన చూపించిన దారిలో నడవడం అనేది సామాజిక వికాసానికి వేసే బలమైన మెట్టు అని ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు.



## కుటుంబ సభ్యులు మందలించడంతో వ్యక్తి ఆత్మహత్య

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి ఏప్రిల్ 11.

తరచూ మద్యం సేవిస్తూ కుటుంబ సభ్యులను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని భార్య, కుమారుడు మందలించడంతో ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం రాయపోల్ మండలం చిన్న మాసాన్ పల్లి గ్రామంలో చోటు చేసుకుంది. రాయపోల్ పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని చిన్న మాసాన్ పల్లి గ్రామానికి చెందిన కాకల్ల యాదయ్య (59) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తుంటారు. యాదయ్యకు మొదటి భార్య సత్తవ్వ మృతి చెందడంతో 25 సంవత్సరాల క్రితం ఐలవ్వను మరో వివాహం చేసుకోగా మొదటి భార్యకు నలుగురు కూతుర్లు, రెండవ భార్యకు ఒక కుమారుడు సంతానం కలరు. అయితే ఇటీవల యాదయ్య తరచూ మద్యం తాగుడుకు బానిస అయ్యాడు. ప్రతిరోజులాగే గురువారం రాత్రి కూడా మద్యం సేవించి ఇంటికి వస్తే భార్య ఐలవ్వ, కుమారుడు గణేష్ ఆరోగ్యం చెడిపోతుందని తరచూ ఎందుకు మద్యం సేవిస్తున్నావని యాదయ్యను మందలించారు. శుక్రవారం ఉదయం వ్యవసాయ పొలం వద్దకు ప్రతిరోజులాగే వెళ్ళాడు. కుటుంబ సభ్యులు మందలించడంతో మనస్థాపానికి గురై వ్యవసాయ పొలం వద్దనే ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వాళ్లు వెళ్లి చూసేసరికి యాదయ్య మృతి చెందాడు. విషయం పోలీసులకు



సమాచారం అందించగా మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి భార్య ఐలవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రాయపోల్ ఏఎస్ఐ కృష్ణంరాజు తెలిపారు.

## ప్రజలకు సేవ చేసేందుకే ఎం ఎస్ ఎస్ ఓ

### మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

మల్కాజిగిరి,ఏప్రిల్ 11 (ప్రజా కలం ప్రతినిధి)

ప్రజలకు సేవలను అందించేందుకే మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ పనిచేస్తుందని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తెలిపారు. శుక్రవారం మల్కాజిగిరి




సఫిల్గుడ చౌరస్తాలో మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పిట్టల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని హనుమంతరావు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంఎస్ ఎస్ఓ ద్వారా ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పేదలకు వైద్య సేవలను అందించడం ఆపదలో ఉన్నవారికి సహాయాన్ని చేయడం, ఆర్గనైజేషన్ చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు వై ప్రేమ్ కుమార్,రాజ్ జితేంద్ర నాథ్ మల్కాజ్ గిరి పార్టీ ఇంచార్జ్ లక్ష్మీకాంత్ రెడ్డి,నాయకులు బి కే శ్రీనివాస్,పిట్టల సాయికిరణ్,పిట్టల నాగరాజు,గుండా నిరంజన్, బాబు సత్యనారాయణ సంతోష్ రాందాస్,సీనియర్ నాయకుడు చంద్రశేఖర్, డివిజన్ ప్రెసిడెంట్ లు సంపత్ గౌడ్,వినోద్ యాదవ్,ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ నాయకులు చరంజీత్ గౌడ్,ఫరీద్, ఫైజల్,సయ్యద్ మబ్బు,అగమయ్య,మంద భాస్కర్,ఇస్తారి,పార్థసారధి, నరేష్,అరుణ్ కుమార్,ఆశా,ప్రభ, శారద,లాస్య,తదితరులు పాల్గొన్నారు.

## గౌతమ్ నగర్ లో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

మల్కాజిగిరి,ఏప్రిల్ 11(ప్రజా కలం ప్రతినిధి)

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, స్త్రీలకు విద్యను అందించాలని సమాజ సేవను తోడ్పాటు అందించిన మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని గౌతమ్




నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రామ్ యాదవ్ అన్నారు. మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి సలహా సూచనల మేరకు శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని చౌరస్తాలో గల జ్యోతిరావు పూలే విగ్రహానికి కార్పొరేటర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే ఆసియా సాధనకు నేటి యువత కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్,స్థానిక కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సమాన హక్కులు కల్పించేందుకు విరామం లేకుండా శ్రమించిన నాయకుడు జ్యోతిరావు పూలే

### హైకోర్టు న్యాయవాది,సెవెన్ రా ఫౌండేషన్ చైర్మన్ తిప్పారపు కీర్తి కుమార్

హైదరాబాద్,ఏప్రిల్ 11 ప్రజాకలం (ప్రతినిధి) స్త్రీలకు సమాన హక్కులు కల్పించేందుకు విరామం లేకుండా శ్రమించిన నాయకుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని హైకోర్టు న్యాయవాది సెవెన్ రా ఫౌండేషన్ చైర్మన్ తిప్పారపు కీర్తి కుమార్ తెలిపారు. మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా తెలంగాణ హైకోర్టు లో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన కీర్తి కుమార్ మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం స్త్రీలకు విద్యను అందించడం కోసం మహాత్మ జ్యోతిరావు పూలే ముందుండి మానవత సూత్రాలను అనుసరిస్తూ సమాన



హక్కులను కల్పించేందుకు పోరాడిన నాయకుడు అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే జన్మదినోత్సవ సందర్భంగా వారికి నివాళులు అర్పించడం అదృష్టంగా భావిస్తున్నామని, నేటి యువత సమాజం వారిని ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు.

## నాచారం లో ఘనంగా జ్యోతిరావు పులే జయంతి వేడుకలు

మల్కాజిగిరి,ఏప్రిల్11(ప్రజా కలం ప్రతినిధి)

నాచారం డివిజన్ బీజేపీ అధ్యక్షులు కొమ్మగళ్ల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పులే 198 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి



పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బడుగు బలహీన వర్గాలకు ఆయన చేసిన కృషిని నాయకులు కొనియాడారు. సంఘ సంస్కర్తగా ఫులే అందించిన సేవలను వివరించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు ప్రకాష్,కాటిపల్లి రవీందర్ రెడ్డి,గోపాల్ గౌడ్, రాగిరి మోహన్ రెడ్డి,పాదం వెంకటేష్,ఒవి గౌడ్,అంజి, రవికాంత్,ఉదయ్ కిరణ్ రెడ్డి, అభిషేక్ గౌడ్,ప్రతాప్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి,బాలు,ఆనంద్ గుప్త, నవీన్ రెడ్డి,దయ గౌడ్, నవీన్ గౌడ్,సాయి గౌడ్,గోపి, మంజుల,వెంకటేశ్వర్లు, లింబాజీ,శ్రీమూర్తి నాగరాజు, ప్రవీణ్,కృష్ణ గౌడ్,శేఖర్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పక్షాన పోరాడే సంఘం టీడబ్ల్యూజేఎఫ్

- -మేం పాలకుల పక్షం కాదు..పాత్రికేయుల పక్షమే
- -రాష్ట్రవ్యాప్తంగా నెంబర్ వన్ స్థానంలో నిలవాలి
- -రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య,ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య
- -రంగారెడ్డి జిల్లాలో భారీగా సభ్యత్వ నమోదు
- -ఫెడరేషన్ లో చేరిన వివిధ యూనియన్ల నేతలు





రంగారెడ్డి, ఏప్రిల్ 11 (ప్రజాకలం ప్రతినిధి): రాష్ట్రంలో జర్నలిస్టుల పక్షాన పోరాడే ఏకైక సంఘం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) అని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. జర్నలిస్టులకు అండగా ఉండేందుకు ప్రత్యామ్నాయ ట్రేడ్ యూనియన్ గా ఏర్పడిన ఫెడరేషన్ జర్నలిస్టుల ఆదరణతో నెంబర్ వన్ యూనియన్ గా బలపడిందని అన్నారు. రాష్ట్రవ్యాపితంగా జరుగుతున్న ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి జర్నలిస్టుల నుంచి విశేష స్పందన లభిస్తుందని అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడలో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమం, వివిధ యూనియన్ల నేతల చేరికల కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితులు మరింత దారుణంగా మారుతున్నాయని, ఒకవైపు యాజమాన్యాలు, ప్రభుత్వాలు పట్టించుకోక పోవడం లేదని, మరోవైపు దాడులు, అవమానాలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు శిక్షణతో కూడిన వృత్తినైపుణ్యతను పెంపొందించుకొని విధినిర్వహణలో సమర్థవంతంగా ముందుకు సాగాలని సూచించారు. రాష్ట్రంలోని కొన్ని ప్రధాన జర్నలిస్టు యూనియన్లు జర్నలిస్టుల పక్షం కాకుండా పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మరించాయని విమర్శించారు. టీడబ్ల్యూజేఎఫ్ సంఘం పాలకుల పక్షాన కాకుండా కేవలం పాత్రికేయుల పక్షాన నిలిచి సమస్యలపై పోరాడుతుందని మామిడి సోమయ్య స్పష్టం చేశారు. ఈ సంఘంలో ఉన్న పాత్రికేయులు కూడా ప్రజల పక్షం ఉండాలని, ప్రజల సమస్యలపై స్పందించాలని కోరారు. ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వాలు జర్నలిస్టులను పూర్తిగా విస్మరించాయని, గత బీఆర్ ఎస్ ప్రభుత్వం జర్నలిస్టులకు తీరని అన్యాయం చేసిందని అన్నారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు రాకపోవడానికి గత ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులు, అక్రెడిటేషన్ కార్డులు, జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజు తగ్గింపు, ఇండ్ల స్థలాలు వంటి సమస్యలు పరిష్కరించాల్సి వుందని అన్నారు. హక్కుల సాధన కోసం రాబోయే రోజుల్లో ఫెడరేషన్ నిర్వహించబోయే ఉద్యమాల్లో జర్నలిస్టులు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎఫ్ డబ్ల్యూజే కార్యదర్శి పులిపలుపుల ఆనందం, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు దేవేందర్, ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజశేఖర్, కార్యదర్శి జగదీష్, జిల్లా కార్యదర్శి సైదులు తదితరులు పాల్గొన్నారు.

**టీడబ్ల్యూజేఎఫ్ లో చేరిన 200 మంది జర్నలిస్టులు**

రంగారెడ్డి జిల్లాకు చెందిన తెలంగాణ రాష్ట్ర యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(టీఎస్ యూడబ్ల్యూజే-ఐజేయూ అనుబంధం), తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(టీయూడబ్ల్యూజే-143) యూనియన్ లకు చెందిన దాదాపు రెండు వందల మంది జర్నలిస్టులు టీడబ్ల్యూజేఎఫ్ లో చేరారు. సూర్య దినపత్రిక జిల్లా బ్యూరో రిపోర్టర్ గణేష్, వార్త జిల్లా బ్యూరో రఘుపతి, సాక్షి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శ్రీశైలం, దిశ జిల్లా బ్యూరో సురేష్ తదితరులతో పాటు వివిధ పత్రికలకు చెందిన రెండు వందల మంది జర్నలిస్టులు ఆయా జర్నలిస్టు యూనియన్లకు రాజీనామా చేసి ఫెడరేషన్ లో చేరారు. వీరందరికి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మామిడి సోమయ్య, బి.బసవపున్నయ్య సభ్యత్వం ఇచ్చి సంఘంలోకి ఆహ్వానించారు.



## వివాదానికి ముగింపు,కుదిరిన స్నేహము- మార్కెట్ అభివృద్ధికి శ్రీకారం

కంటోన్మెంట్ :ఏప్రిల్ 11 ప్రజా కలం ప్రతినిధి

బోయిన్పల్లి మార్కెట్ లో గుత్తేదారులకు మార్కెట్ కమిటీ మధ్య రగులుకున్న సమస్యకు పులిస్టాప్ పడినట్లు తెలుస్తోంది.

కొద్దిరోజులుగా మార్కెట్లో జరుగుతున్న వ్యవహారాలతో కమిషన్ ఏజెంట్లు ఆందోళన చేపట్టి, చైర్మన్ వ్యవహార శైలిపై తీవ్ర ఆక్రోషం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. కాగా ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకున్న మార్కెట్ కమిటీ చైర్మన్ చట్టపరమైన చర్యలకు ఉపక్రమించింది. మార్కెట్లో అక్రమాలను వెలుగులోకి తీసుకువచ్చే ప్రయత్నం చేశారు. దీంతో కమిషన్ ఏజెంట్ల ప్రెసిడెంట్ గా వ్యవహరిస్తున్న సోమదేవేందర్ రెడ్డి కాస్త వెనక్కి తగ్గినట్లుగా తెలుస్తోంది. అందులో భాగంగా మార్కెట్ కమిటీ ని కలిసి సమస్యను



సానుకూలంగా పరిష్కారం చేసుకునేందుకు సంప్రదింపులు చేసినట్లుగా మార్కెట్ కమిటీ తెలిపింది. దీంతో మార్కెట్ కమిటీ కమిషన్ ఏజెంట్ల మధ్య సందీవ్ కుదిరినట్లుగా స్పష్టమైనది. ఇప్పటికే ఆందోళన చేస్తామని హెచ్చరించిన కమిషన్ ఏజెంట్ల ప్రెసిడెంట్, వెనక్కి తగ్గి ఎటువంటి ఆందోళన చేయకుండా మార్కెట్ లావాదేవీలు సజావుగా సాగేందుకు సహకరిస్తానని చెప్పినట్లుగా తెలుస్తోంది. మరోవైపు మార్కెట్ కమిటీ ఒక్కొక్క సమస్యను పరిష్కారం చేస్తూ ముందుకు సాగుతోంది. రైతులకు ఇటు ప్రభుత్వానికి అటు కమిషన్ ఏజెంట్ల మధ్య ఎటువంటి సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కారం చేస్తామని వెల్లడించారు. మరోవైపు చైర్మన్ పదవి నుండి తొలగించే వరకు ఉద్యమిస్తామని చెప్పిన సోమా దేవేందర్ రెడ్డి కాస్త వెనక్కి తగ్గినట్లే అని చెప్పక తప్పదు. మార్కెట్ చైర్మన్ వైస్ చైర్మన్ కమిషన్ ఏజెంట్ల ప్రెసిడెంట్ సోమ దేవేందర్ రెడ్డి సమావేశమై ఈ విషయాన్ని మీడియాకు తెలిపారు.


మార్కెట్లో ఎటువంటి గొడవలు లేవని తెలుస్తుంది ఇకపైన ఇటువంటి సమస్యలు తలెత్తకుండా సమన్వయంగా కలిసి ముందుకు సాగుతామని ఒక నిర్ణయానికి వచ్చినట్లుగా అర్థమవుతుంది. మార్కెట్లోకి కూరగాయలు తీసుకొచ్చే రైతులకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగేలా చూడాల్సిన అవసరం మార్కెట్ కమిటీ పై ఉంది.

## మహాత్మ జ్యోతిరావు పూలే గొప్ప సంఘసంస్కర్త

### మాజీ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు,కార్మిక నాయకులు వి ఎస్ ఆర్

**హైదరాబాద్ ఏప్రిల్ 11 (ప్రజా కలం ప్రతినిధి)**


మహాత్మ జ్యోతిరావు పూలే గొప్ప సంఘసంస్కర్త అని మాజీ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు కార్మిక నాయకులు వి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం అడిక్మెట్ బ్రిడ్జి కింద గల జ్యోతిరావు పూలే విగ్రహానికి జయంతి సందర్భంగా పూలమాలవేసి నివాళులు అర్పించిన వి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మహిళల సమానత్వం కోసం వారి విద్య కోసం అణగారిన ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడిన నాయకుడు పూలే అని వారి ఆశయాలను నేటి తరాలు ఆదర్శంగా తీసుకొని ముందుకు పోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నేత శ్రీనివాస్, చిట్టి శ్యామ్ సుందర్,ఆకారం శ్రీనివాస్,టక్కర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## జీవో నెంబర్ 21 వల్ల మా ఉద్యోగ భద్రత దెబ్బతింటుంది: పార్ట్ టైం టీచర్లు

మల్కాజిగిరి,ఏప్రిల్ 11(ప్రజా కలం ప్రతినిధి)

ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 21 వల్ల మా ఉద్యోగ భద్రత దెబ్బతింటుందని అన్ని విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న పార్ట్ టైం టీచర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు అన్ని యూనివర్సిటీలలో పనిచేసే పార్ట్ టైం టీచర్లకు ప్రభుత్వం తక్షణమే ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల వద్ద నిరసన వ్యక్తం చేశారు. సంవత్సరంలో ఆరు నెలలు మాత్రమే జీతాలు తీసుకొని చాలీ చాలని జీతాలతో జీవితాలను గడుపుతున్నామని వాపోయారు. పార్ట్ టైం టీచర్ల పరిస్థితి దయనీయంగా ఉందని గత 12 సంవత్సరాలుగా గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి విన్నవించుకున్నామని ఇప్పుడు ప్రజా ప్రభుత్వానికి కూడా మొరపెట్టుకుంటే పట్టించుకోకుండా జీవో నెంబర్ 21ని తీసుకొచ్చి తమ పొట్ట కొడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. జీవో నెంబర్ 21ని ప్రభుత్వ సవరించి తమ న్యాయం చేయాలన్నారు. మాకు ఉద్యోగ భద్రత కల్పించిన తర్వాత నోటిఫికేషన్ విడుదల చేసి నియామకాలు చేపట్టాలని కోరారు. నియామకాల్లో పార్ట్ టైం టీచర్లకు ఎక్స్పీరియన్స్ కి వెయిటేజ్ కల్పించి నియామకాల్లో ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. తమ డిమాండ్ల కోసం ఈ నెల 17న సచివాలయం ముట్టడికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సోమేశ్వర్,జానకి రెడ్డి, వరలక్ష్మి, పార్ట్ టైం టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com

## డా.బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రక్త దాన శిబిరాన్ని విజయవంతం చేయండి

**-సామాజిక సేవకులు,జర్నలిస్ట్ ఎస్.సంతోష్ రావు**

ప్రజా కలం ప్రతినిధి మెదక్ ఏప్రిల్ 11 రేగోడ్ మండల యువత, ఉమ్మడి మెదక్ జిల్లా రక్త దాతలు, యువత డా.బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మెగా




రక్త దాన శిబిరాన్ని నారాయణఖేడ్ బ్లడ్ డోనర్స్ మరియు ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సంయుక్త ఆధ్వర్యంలో నారాయణఖేడ్ పట్టణం లోని పాత భారత్ గ్యాస్ గోదాం ప్రక్కన గల పల్లవి మోడల్ స్కూల్ నందు తేదీ :13-04-2025 ఆదివారం ఉదయం 10:00 గం 'ల నుండి మధ్యాహ్నం 02:00 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని కావున రక్త దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ రక్త దాన శిభిరాన్ని విజయవంతం చేయాలని పాత్రికేయుడు సంతోష్ రావు చెప్పారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన ఇచ్చే రక్తం మన తోటి వారికీ ప్రాణ దాతలుగా ఎంతగానో ఉపయోగపడు తుందని మీరు చేసిన రక్తదానం మన ఉమ్మడి మెదక్ అలాగే తెలంగాణ రాష్ట్రములో అవసరమైన వారికీ తిరిగి అందచేయడం జరుగుతుంది. కావున ఈ బృహత్తర సామాజిక సేవలో పాల్గొని విజయవంతం చేయాలని చెప్పారు

## టొయోట గ్రామీణ మహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించిన తాజా మాజీ మునిసిపల్ చైర్మన్ రాజమౌళి

గజ్వేల్:11 ఏప్రిల్ 2025 ( ప్రజా కలం ప్రతినిధి)

ప్రతిష్టాకంగా చేపట్టిన టొయోట గ్రామీణ మహోత్సవ కార్యక్రమాన్ని గజ్వేల్ ఐఓసి కార్యాలయం ఎదురుగా శుక్రవారం తాజా మాజీ మునిసిపల్



చైర్మన్ రాజమౌళి చేతుల మీదుగా ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ టొయోటో వెహికల్స్ కొనుగోలు విషయంలో అందరికీ అందుబాటులో ఉండే విధంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని వెహికల్స్ యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో తాజా మాజీ వైస్ చైర్మన్ జాఖి ఉద్దీన్ ,సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ సీ సంతోష్,మాజీ ఎంపీటీసీ అత్తెల్లి లక్ష్మయ్య, ఆర్యవైశ్య మహాసభ పట్టణ అధ్యక్షులు అత్తెల్లి శ్రీనివాస్, ఐవిఎఫ్ పట్టణ అధ్యక్షులు కైలాస ప్రభాకర్, రైస్ మిల్లెర్స్ అసోసియేషన్ మెంబెర్ ఉప్పల కృష్ణమూర్తి, బి ఆర్ ఎస్ టౌన్ యూత్ ప్రధాన కార్యదర్శి బొజ్జ రవి, బిఆర్ఎస్ పార్టీ టౌన్ ట్రెసరర్ కొమురవెల్లి ప్రవీణ్, మనం ఫౌండేషన్ మాజీ ప్రెసిడెంట్ ఉత్తునూరి సంపత్ ఖాదీ బండార్ షో రూమ్ యజమాని నరేందర్, సతీష్ మరియు టొయోట బాద్యులు తదితరులు పాల్గొన్నారు



# నారాయణా బోర్డు తీసేయ్..




## స్కూల్ మూసేయ్:దుండిగల్ విద్యాధికారి బిల్డింగుకి "నో కమర్షియల్ పర్మిషన్.. స్కూలుకి పర్మిషన్ లేదు. అనుమతుల్లేని "నారాయణ హైస్కూల్‌లో"..! ఏసీ క్యాంపస్ పనులు..!

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

శుక్రవారం సంబంధిత పాఠశాలని దుండిగల్ ఎంఈఓ సందర్శించారు. బోర్డు తీసేసి పాఠశాల మూసేవేయాలని నిర్వాహకులకు "ఎంఈఓ" హెచ్చరిక జారీ చేశారు. పేరెంట్స్ ఎవ్వరూ అడ్మిషన్‌లు చేయొద్దు దుండిగల్ విద్యాధికారి కృష్ణ తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. అనుమతిలేని పాఠశాలల్లో..! అడ్మిషన్‌లు తీసుకోవద్దన్న దుండిగల్ విద్యాధికారి చెప్పిన పెడచెవిన పెట్టి వారు పని కానిస్తున్నారు. బౌరంపేట్‌లో రెసిడెన్షియల్ భవనంలో కమర్షియల్ యాక్టివిటీస్ భవనానికే అర్హతలేదంటే ! మధ్యలో అనుమతిలేని "హైస్కూల్" నిర్వహణ సాగుతుంది.

ఎంఈఓ హెచ్చరికని బేఖాతర్ చేస్తూ శరవేగంగా "ఏసీ క్యాంపస్" పనులు కొనసాగిస్తున్నారు. నిబంధనలు పాటించనట్లయితే.! చట్టాలు అమలు దేనికి నిదర్శనం..? అధికారుల అక్రమార్జనకు..?చట్టాలు అంటే అధికారిక ప్రభుత్వ పథకాలుగా భావించాలా? టిజి-బిపాస్ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న దుండిగల్ మున్సిపల్ అధికారులు కుమ్మక్కయ్యారని స్థానికులు ఆరోపించారు. అక్రమ కట్టడాలను రక్షించే దిశగా దుండిగల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు ముమ్మర ప్రయత్నంలో ఉన్నారు. అనుమతుల్లేని కార్పోరేట్ విద్యా సంస్థలను ప్రోత్సాహంచే విధంగా విద్యాశాఖ వివరిస్తుంది. వార్తలు రాసిన పత్రికలపై అధికారులు విరుచుకు పడి బదనాం చేయడం కాదు.. అక్రమ కట్టడాల పట్ల స్థానిక అధికారుల తీరును జిల్లా ఉన్నతాధికారులు, లోకల్ బాడీ అదనపు కలెక్టర్ పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజా సేవకులుగా బాధ్యతగల అధికారులు..! అక్రమాలను ప్రోత్సహించడాన్ని ఏమంటారు..? పర్మిషన్‌లకు నిర్మాణాలకు పొంతన లేకపోయినా.! నిబంధనలు పాటించకుండా, ప్రమాదకర కట్టడాలు నిర్మిస్తుంటే.. అధికారుల చర్యలు, సిఫార్సుల వద్దనే స్తంభించి పోతున్నాయని స్థానికులు వాపోయారు. టిజి-బిపాస్ చట్టం ఎందుకు..? ఎవరిని ఉద్ధరించడానికి..? ఈ కార్యాలయాలు..! అధికారులు పేరుకేనా..? ఇదిలా ఉండగా..! మరోవైపు అక్రమ కట్టడాల్లో అనుమతులు లేకుండా కార్పోరేట్ విద్యాసంస్థల నిర్వహణ దేనికి సంకేతం ఇస్తుందని తల్లిదండ్రులు ఆరోపించారు. ఒక విద్యాధికారి హెచ్చరికను లెక్క చేయకుండా, దర్జాగా ఏసీ క్యాంపస్ పనులు చేస్తున్నారంటే అధికారుల అండ లేకుండా సాధ్యమేనా అని ప్రశ్నిస్తున్నారు.

## బడుగు బలహీన వర్గాల జీవితాలలో వెలుగులు నింపిన మహాత్మ జ్యోతిరావు పూలే

**-రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు.**



సిద్దిపేట జిల్లా ప్రజా కలం ప్రతినిధి ఏప్రిల్ 11.

బహుజనుల చీకటి జీవితాల్లో తొలి వెలుగులు నింపిన వైతాళికుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని రాయపోల్ ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు పుట్ట రాజు, యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు శశికాంత్ అన్నారు. శుక్రవారం రాయపోల్ మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే చీకటిని తరిమే వెలుతురు సామాజిక శాస్త్రవేత్త అన్నారు. సామాజిక అసమానతల్లో నలిగిపోతున్న బతుకుల్లో విద్య ద్వారా కొత్త వెలుగులు నింపిన మహానీయుడు అన్నారు. అగ్రవర్ణాల ఎదురుగా నిల్చోవడానికే సాహసించని జాతిలో పుట్టిన తరతరాలుగా తమను అణచివేస్తూ, చదువుకోకుండా అడుగడుగునా కుట్రలు సాగించిన కులాధిపత్యాన్ని కూకటివేళ్లతో పెకిలించేందుకు తన జాతిని అక్షరాస్యులుగా మలిచిన వైతాళికుడు. దళిత, బహుజనులు అణచివేయబడ్డ వర్గాలను తమ బానిసలుగా మార్చుకున్న తీరును పూలే తన కండ్లారా చూశారు. జ్యోతిరావు పూలే కాలం నాటికి దేశంలో ఇదే పరిస్థితి కొనసాగింది. బ్రాహ్మణీయ ఆధిపత్య భావజాలాన్ని సమాజం నుంచి పారదోలేందుకు తన జాతిని చైతన్యవంతంగా తీర్చిదిద్దేందుకు తన జీవితాన్నే ధారపోసిన త్యాగధనుడు పూలే అన్నారు. ఆ యోధుడు సాగించిన పోరాటాన్ని బహుజనులను అక్షరాస్యులుగా చైతన్యవంతులుగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేశారు. దేశంలో 85 శాతంగా ఉన్న బహుజనులు నేటికీ వంద శాతం అక్షరాస్యతకు చేరుకోలేక పోయారు. దేశానికి సంపదను అందిస్తూ కడుపునిండా తిండికి నోచుకోలేక ఆగర్భ దారిద్ర్యంలో కొట్టుమిట్టాడుతోంది ఈ జాతి. రాజ్యాంగం కల్పించిన అనేక హక్కులు కూడా ఈ జాతికి పూర్తిగా తెలియదంటే అతిశయోక్తి కాదు. దేశానికి ప్రథమ పౌరుడైన రాష్ట్రపతి సైతం గర్భగుడిలోకి అడుగు పెట్టేందుకు గజగజ వణికిపోయే పటిష్టమైన వ్యవస్థను రూపొందించింది హైందవ సంస్కృతి. బహుజనులు రాజకీయ అధికారం పొందాలన్నా, కులాధిపత్యాన్ని తరిమి కొట్టడమే ఏకైక పరిష్కారం. అప్పుడే తరతరాలుగా అణచివేతకు గురవుతూ వస్తున్న అణగారిన వర్గాలు విద్యావంతులై, అధికారంలో భాగస్వాములై సమాజంలో సమానత్వాన్ని పొందగలుగుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన సంఘాల నాయకులు రాయపోల్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి నర్సింలు, జర్నలిస్ట్ మన్నే గణేష్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు ప్రశాంత్, కార్యదర్శి ఇంద్రకరణ్, నవీన్, శ్రీకాంత్, మల్లేశం, భరత్, నవీన్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.




## రాజ్యాంగంపై ప్రజలకు అవగాహన కల్పించేది కాంగ్రెస్ పార్టీ

**దౌల్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పడాల రాములు**


సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి ఏప్రిల్ 11.

రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ పిలుపు మేరకు కాంగ్రెస్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర చేపట్టిందని మండల అధ్యక్షుడు పడాల రాములు తెలిపారు. అఖిల భారతీయ కాంగ్రెస్ కమిటీ ప్రతిష్టమాత్మకంగా నిర్వహిస్తున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ అభియాన్ పాదయాత్ర శుక్రవారం దౌల్తాబాద్ మండలంలోని కోనాయిపల్లి నుండి గోవిందాపూర్, గువ్వలేగి మీదుగా ఉప్పరపల్లి చేరుకుని, ఆయా గ్రామాల్లో అంబేద్కర్ గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడాబాబులు ముఖ్యమన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేద్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబెద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. గాంధీ అంబెద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. మండల కో ఆర్డినేటర్ కాషబోయిన భాస్కర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఐలాపురం కనకయ్య, ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బండారు లాలు, టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి, కర్ణాల శ్రీనివాస రావు, ఆది వేణుగోపాల్, భద్రయ్య, పడాల మల్లేశం, బొర్రోల్ల స్వామి, లింగం, శ్రీనివాస్, రాంబాబు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## మహాత్మా జ్యోతిరావు పూలే 99 వ జయంతి వేడుకలు

**మహనీయుల ఆశయాల సాధనకు పోరాడాలి:కే లక్ష్మణ్**




ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం షాపూర్ నగర్ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే 99వ జయంతి సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ పాల్గొని మాట్లాడుతూ... మహనీయుల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం మహాత్మా జ్యోతిరావు పూలే ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. అగ్రకులాల అహంకారాన్ని ఎదిరించి మహిళలకు బలహీన వర్గాలకు చదువు నేర్పడం కోసం తన ఇంటిని పాఠశాలగా మార్చిన గొప్ప మహనీయుడన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యురాలు రావుల స్వామి, నాయకులు పాషా, వీరేష్ , కీలుకానీ వెంకన్న, కనకారెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## స్ఫూర్తి కెరటం ఉద్యమానికి ఊపిరి పోసిన యోధుడు

**జగన్నాథం ప్రవీణ్, చంద్రగిరి సత్యనారాయణ టీజేఎస్ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు.**

హైదరాబాద్ ఏప్రిల్ 11 (ప్రజాకలం ప్రతినిధి):

ఉద్యమ స్ఫూర్తి కెరటం.. తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన యోధుడు అని తెలంగాణ టీజేఎస్ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు చంద్రగిరి సత్యనారాయణ పేర్కొన్నారు. లెజెండ్ జగన్నాథం దామోదర్ తనయుడు అయిన జగన్నాథం ప్రవీణ్ జన్మదిన వేడుకలు జ్యోతిరావ్ పూలే సాక్షిగా హైదరాబాద్ లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో సినియర్ జర్నలిస్టులు అన్వేషణ నేత్ర ఎడిటర్ గోళ్ళ రమేశ్, నేటి న్యాయం పత్రిక చీఫ్ మీసాల నరహారి లు కలసి ప్రవీణ్ జగన్నాథం కి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గోళ్ళ రమేష్ , నరహరి లు మాట్లాడుతూ, మహనీయులు జ్యోతిరావ్ పూలే జన్మదినం నాడే ప్రవీణ్ జగన్నాథం జన్మించడం అద్రుష్టం అని పేర్కొన్నారు. మహానీయుడు జ్యోతిరావు పూలే స్ఫూర్తితోనే తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్న అలుపెరుగని యోధుడు అని ప్రశంసించారు. తండ్రి అడుగు జాడల్లోనే ఇప్పటికి కొనసాగడం గోప్ప విషయమన్నారు. కార్య క్రమంలో హైదరాబాద్ కాంటెస్టెడ్ ఎమ్. పి అనిల్ సేన్ తదితరులు పాల్గొన్నారు.







## "శ్రీ ఆంజనేయ కర్రీ పాయింట్" ప్రారంభం....

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

132 - జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద నిర్వాహకులు నారాయణ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "శ్రీ ఆంజనేయ కర్రీ పాయింట్" సెంటర్ ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. భోజనం ప్రియులకు మంచి వంటకాలు చేసి భోజనం ప్రియుల మన్ననలు పొందలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు ఆటో బలరాం, కుంట వేణు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మహత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

అడ్డగూడూర్ ఏప్రిల్ 11( ప్రజా కలం ప్రతినిధి)

అడ్డగూడూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 99 వ జయంతి వేడుకలు నిర్వహించారు.ప్రతి సంవత్సరం ఏప్రిల్ 11న ఘనంగా జరుపుకోవాలని అన్నారు.ఆయన మహారాష్ట్రలో జన్మించిన కుల వ్యతిరేక కార్యకర్త, రచయిత, ఆలోచనాపరుడు మరియు సామాజిక సంస్కర్త. భారతదేశంలో, సామాజిక మార్పును పెంపొందించడంలో ఆయన చేసిన కృషి మరియు సహకారాన్ని గౌరవించడానికి ప్రతి సంవత్సరం జ్యోతిబా ఫూలే జయంతిని జరుపుకుంటారు.ఈ రోజున దేశ పౌరులు బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన సామాజిక సంస్కర్త గురించి బాగా అర్థం చేసుకోవాలి. జ్యోతిబా, ఆయన సాధారణంగా పిలువబడేవారు, మరియు ఆయన భార్య సావిత్రిబాయి ఫూలే భారతదేశంలో మహిళల విద్య కోసం కృషి చేశారాని అన్నారు. మహిళలు తరగతులకు హాజరు కావడానికి వీలు కల్పించిన మొదటి వ్యక్తులు వీరు.మహాత్మా జ్యోతిబా ఫూలే జయంతి నాడు, మనమందరం ఆయన సమాజానికి చేసిన కృషిని గుర్తుంచుకుని జరుపుకోవాలి. సామాజిక సంస్కర్తగా ఆయన కాలంలో ఎదుర్కొన్న ఇబ్బందులు మరియు చేసిన త్యాగాలను కూడా మనం పరిగణనలోకి తీసుకోవాలనీ మాట్లాడరు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మెన్ చేడే చంద్రయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిత్తలూరు, సోమన్న మాజీ డైరెక్టర్ బోడ యాదగిరి, బాలెంల సురేష్, కన్నెబోయిన గంగరాజు,బొమ్మగాని సైదులు, అలువాల శంకరయ్య, మందుల సోమన్న,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## స హృదయ అనాధాశ్రమంలో వృద్ధులకు విద్యా జ్యోతి స్కూల్ విద్యార్థులచే అల్పాహార పంపిణీ కార్యక్రమం

యాదాద్రి భువనగిరి : ఏప్రిల్ 11 ( ప్రజా కలం ప్రతినిధి)

భువనగిరి పరిధిలోని రాయగిరి దగ్గర సహృదయ వృద్ధ అనాధాశ్రమంలో శుక్రవారం రోజు క్లాస్ టీచర్ నాగరాణి మాట్లాడుతూ విద్యా జ్యోతి ఉన్నత పాఠశాలలో 7. వ తరగతి చదువుచున్న విద్యార్థిని విద్యార్థులు తాము దాచుకున్న డబ్బులతో రాయగిరి లోని సహృదయ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అల్పాహారం ఏర్పాటుచేసి తమ వంతు సహాయంగా సహృదయతను చాటుకున్నారు, అని క్లాస్ టీచర్ నాగరాణి అన్నారు పిల్లలలో ఇలాంటి సహకార గుణం బాల్యం నుండేఅలవరచు కోవడం చాలా సంతోషకరమని వారి భవిష్య జీవితంలో ఎంతగానో దోహదపడి వారిని ఉన్నత స్థాయిలో నిలిపి కీర్తి ప్రతిష్టలు కలిగించాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా జ్యోతి స్కూల్ 7, వ తరగతి విద్యార్థిని విద్యార్థులు క్లాస్ టీచర్ నాగరాణి తదితరులు పాల్గొన్నారు,



## కృషి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి

అడ్డగూడూర్/ఏప్రిల్ 11(ప్రజాకలం ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం డి.రేపాక గ్రామంలో కృషి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కృషి యూత్ క్లబ్ గౌరవ అధ్యక్షులు ముక్కాముల లింగమల్లు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన సామాజిక దార్శనికుడు, సమాజంలో కుల, లింగ వివక్షతకు తావు లేకుండా అన్ని వర్గాలకు విద్య అందాలని, విద్య ద్వారానే బలహీన వర్గాలు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని భావించిన మహనీయుడు మహాత్మా జ్యోతిబాపూలే వారిని అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో కృషియూత్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు భూపతి నర్సయ్య కృషియూత్ క్లబ్ సభ్యులు గొలుసుల సోమన్న భూపతి నరేష్, మహేష్, శ్రావణ్, ఉదయ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

### - భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

వలిగొండ ఏప్రిల్ 11 ప్రజాకలం:రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని,భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అరుర్ గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.

అలాగే వేముల కొండ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రైతులు పండించిన ధాన్యాన్ని కల్లాలల్లోనే ప్రభుత్వం కొనుగోలు చేసి, మద్దతు ధరను అందజే స్తుందని తెలిపారు. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ నాగిరెడ్డి,డిఎస్ఓ వనజాత,డిఎం హరికృష్ణ, సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ బాలమణి, తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ నాయక్,మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి,డీసీసీ జిల్లా ఉ పాధ్యక్షుడు వాకిటి అనంత రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ చైర్మన్ చిట్టడి వెంకటరామిరెడ్డి,పట్టణ అధ్యక్షుడు కాంకల కిష్టయ్య, నీరాజ రెడ్డి,గుర్రం లక్ష్మారెడ్డి,కాసుల వెంకన్న,బత్తిని సహదేవ్,జక్క జంగారెడ్డి,కొండూరు భాస్కర్,మాధ శంకర్ గౌడ్,కొండూరు సాయి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ దామోదర్ రెడ్డి,మైసోల్ల ప్రవీణ్,ఎమ్మె లింగస్వామి,ఏపీఎం జానీ,సీఓ కృష్ణ,ధనుంజయ్,సునీత, మాధవి,సుగుణమ్మ,తదితరులు పాల్గొన్నారు

## సన్నబియ్యం లబ్ధిదారుని ఇంట్లో సహపంక్తి భోజనాలు

వలిగొండ ఏప్రిల్ 11 ప్రజాకలం: రాష్ట ప్రభుత్వం పేదలకు ఉచితంగా పంపిణీ చేస్తున్న సన్నబియ్యంతో వండిన అన్నాన్ని మండల కేంద్రంలోనీ అవాస గ్రామమైన మల్లెపల్లి గ్రామంలో సన్న బియ్యం లబ్దిదారుడు బండి నర్సింహ లక్ష్మీ ఇంట్లో



శుక్రవారం భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహపంక్తి భోజనం చేశారు.సన్నబియ్యం పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి,ఎంపీఓ కేదారేశ్వర్,మండల అధ్యక్షు డు పాశం సత్తిరెడ్డి,మచ్చగిరి గుట్ట చైర్మన్ నరేష్ రెడ్డి,డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి,పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య,గరిసే రవి, గుర్రం లక్ష్మారెడ్డి,కాసుల వెంకన్న,కొండూరు భాస్కర్,సహదేవ్,జక్క జంగారెడ్డి,గూడూరు శ్రీధర్ రెడ్డి,కొండూరు సాయి,మైసోల్ల ప్రవీణ్,ఎమ్మె లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు